teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 229 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 20 డిసెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## బుక్ ఫెయిర్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తాం

37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



02



## రాజకీయంగా ఎదుర్కోలేకే అక్రమ కేసుల బనాయింపు

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బనాయిస్తున్న అక్రమ కేసుల డ్రామాను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు గురువారం కవిత ఎక్స్ లో ఒక పోస్టు చేశారు. అసెంబ్లీలో చర్చకు ధైర్యం చేయలేని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులతో

మిగతా 2 లో



## స్మితా సభర్వాల్‌ను ప్రశ్నించిన ఐఏఎస్ కాళేశ్వరం కమిషన్

అనుమతులపై ప్రశ్నలు..
తెలియదంటూ సమాధానాలు..?

హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణలో భాగంగా ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్‌ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నించింది. మేడిగడ్డ,

# ఫెడ్ దెబ్బకు భారీగా పడిపోయిన రూపాయి

## డాలర్‌తో పోలిస్తే 85కు చేరిన విలువ

## దిగుమతులు, విద్యార్థులపై తీవ్ర ప్రభావం



> మరోమారు రూపాయి విలువ దారుణంవగా పడిపోయింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే 85కు చేరుకుంది. ఇంతగా పతనం కావడం ఇదే మొదటిసారి. దీంతో దిగుమతులు, విదేశాలకు వెళ్లే విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడనుంది.

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా క్షీణించింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 స్థాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ.. 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈక్రమంలోనే

మిగతా 2 లో

## తెలంగాణలో టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ ప్రకటన విడుదల

మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్న పరీక్షలు



హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల అయింది. ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. మార్చి 21

మిగతా 2 లో

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు

ఫార్ములా- ఈ కార్ రేసులో జరిగిన అవకతవలు..?

ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారంటూ పేర్కొన్న ఏసీబీ



హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై కేసు నమోదు అయింది. ఫార్ములా- ఈ కార్ రేసు లో జరిగిన అవకతవలపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారంటూ ఏసీబీ పేర్కొంది. నాలుగు నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొంది. కేటీఆర్‌తో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ప్రైవేట్ కంపెనీ సీఈవో బీఎల్ఎన్ రెడ్డి పైన కూడా కేసులు నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా

మిగతా 2 లో



## టెండర్ల విచారణకు దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తాం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ఔటర్ రింగ్ రోడ్డును ఆయాచితంగా అప్పనంగా ఎవరికో అప్పగించారని, టెండర్లపై విచారణ జరిపించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. సిట్‌తో సమగ్ర దర్యాప్తు

మిగతా 2 లో

## రాష్ట్రంలోని పెద్ద బ్యాంకుల్లో విలీనంకానున్న పలు బ్యాంకులు




తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): కేంద్రం తెచ్చిన ఒకే రాష్ట్రం, ఒకే గ్రామీణ బ్యాంక్ నినాదం ప్రకారం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుకు చెందిన తెలంగాణ బ్రాంచ్‌లు విలీనం కానున్నాయి. ఈ మేరకు గత నెల(నవంబర్)లోనే ప్రకటన చేసిన విషయం



## రాష్ట్ర అప్పులపై స్వల్పకాల చర్చ

మొత్తం అప్పులు 6 లక్షల 71 వేల కోట్లు ఉన్నట్లు వెల్లడి

43 వేల కోట్ల అప్పులు తీర్చాం : డెప్యూటీ సీఎం

.. వివరాలు 2లో

## తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి మంత్రి ఉత్తమ్ గుడ్ న్యూస్

రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణి



.. వివరాలు 2లో



## మైనారిటీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

మేడ్చల్ మల్కాజ్‌గిరి, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ఫుడ్ పాయిజన్‌తో మైనారిటీ గురుకులానికి చెందిన విద్యార్థినులు అస్వస్థతకు లోనయ్యారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా నాగారంలోని మైనారిటీ గురుకులంలో 450 మంది విద్యార్థినులు ఉన్నారు. గురువారం ఉదయం

మిగతా 2 లో

## కోర్టులు ఉత్తర్వులు ఇస్తేనే అధికారులు పనిచేస్తున్నారా

ఫిర్యాదులు పరిష్కరించడం లేదంటూ కోర్టు మెట్లు ఎక్కుతున్న ప్రజలు

జీహెచ్ఎంసీ అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం


హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారుల తీరు పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. న్యాయస్థానాలు ఉత్తర్వులు ఇస్తేనే అధికారులు పనిచేస్తున్నారని మండిపడింది. ప్రజల ఫిర్యాదులను అధికారులు పరిష్కరించడం లేదంటూ

మిగతా 2 లో



## రోజు రోజుకు పెరుగుతున్న చలి తీవ్రత

ఈ క్రమంలోనే వాతావరణశాఖ కీలక అలర్ట్



# ఫెడ్ దెబ్బకు భారీగా పడిపోయిన రూపాయి



మొదటి పేజీ తరువాయి

బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం ఉదయం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిణామాల కారణంగా గత కొంతకాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపాయితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రింగిట్స్, ఇండోనేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమయ్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతుంది. ఇక్కడినుంచి నగదును డాలర్లలోకి మారిస్తే.. మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్లలోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే, దేశీయ ఐటీ, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. వాటికి డాలర్లలో చెల్లింపులు జరుగుతుంటాయి. తద్వారా రూపాయి విలువ పతనంతో ఆ కంపెనీలకు లాభం చేకూరుతుంది.

## కోర్టులు ఉత్తర్వులు ఇస్తేనే అధికారులు పనిచేస్తున్నారా



మొదటి పేజీ తరువాయి

ఎంతోమంది కోర్టులకు వస్తున్నారని తెలిపింది. ఆ తర్వాత కోర్టులు ఆదేశించినా అమ లు చేసే తీరిక అధికారులకు ఉన్నట్టు లేదని మండిపడింది. తమవద్దనే కోర్టుధికరణ కేసులు 110 వరకు ఉ న్నాయంటే అధికారుల పనితీరు ఎంత అధ్వానంగా ఉన్నదో అర్థమవుతున్నదని ఘాటుగా వ్యాఖ్యానించింది. తీర్పు అమలు చేయలేనిపక్షంలో అందుకు కారణాలను వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చే సి కోర్టు నుంచి అనుమతి పొందాలని హితవు చెప్పింది. సిటీ ప్లానర్లు, అసిస్టెంట్ సిటీ ప్లాన ర్లు, డిప్యూటీ కమిషనర్లు మీటింగ్ నిర్వహించి ఒక నిర్ణయానికి వస్తే కేసులు వీగిపోవని, రివ్యూ మీటింగ్‌లు నిర్వహించి వాళ్ల నుంచి జీహెచ్ఎంసీ కమిషనర్ సూచనలు పొందాలని సూచించింది. టోలిచౌకీలో దుకాణం ముందు మెట్లను కూల్చివేయడాన్ని సవాల్ చేస్తూ ఆరిఫ్‌అబ్దుల్‌సర్దార్ టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వేసిన పిటిషన్‌పై జస్టిస్ కే లక్ష్మణ్ గురువారం విచారణ జరిపారు. గతంలో ఆదేశించిన మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ కే ఇలంబరితి స్వయంగా హైకోర్టు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కమిషనర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ జీహెచ్ఎం సీ అధికారులు ఉన్నది ఆస్తి పన్ను వసూలుకు మాత్రమేనన్న భావన ప్రజల్లో రానివ్వొద్దు. రోజురోజుకు మీపై వారిలో విశ్వాసం కోల్పోకుండా చూసుకోం డి. కోర్టులకు రావాల్సిన పరిస్థితులు తెచ్చుకోవద్దు. అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. టోలీచౌకి నిర్మాణంపై జనవరి 22 లోగా నివేదిక ఇవ్వాలని కమిషనర్‌ను ఆదేశించారు. విచారణను జనవరి 22కు వాయిదా వేశారు.

## రాష్ట్ర అప్పులపై స్వల్పకాల చర్చ



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): అసెంబ్లీలో రాష్ట్ర అప్పులపై స్వల్పకాల చర్చ జరిగింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం అప్పుల వివరాలను వెల్లడించారు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క. రాష్ట్రంలో మొత్తం అప్పులు 6 లక్షల 71 వేల కోట్లు ఉన్నట్లుగా ఆయన వెల్లడించారు. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7 లక్షల 10 వేల కోట్లు ఉన్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చాక లక్ష కోట్ల అప్పులు చేశామని బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎఫ్ఆర్‌బిఎం నిబందధనలకు లోబడి రూ.52 వేల కోట్ల అప్పు తెచ్చామని, అంతకు మించి అప్పు చేయలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పెండింగ్ బిల్లులే రూ.41 వేల కోట్లు కట్టామని, 43 వేల కోట్ల అప్పులు తీర్చామని తెలిపారు. అదేవిధంగా రూ.26 కోట్ల మిత్తీలు కట్టామని తెలిపారు. బీఆర్ఎస్ పెట్టిన పెండింగ్ బిల్లులలో 12 వేల కోట్లు కట్టామని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఉన్నవి లేనట్లు లేనివి ఉన్నట్లు చెప్పడంలో ఆరితేరిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ పదేళ్లలో అప్పులు తప్ప చేసిందేమీ లేదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడినపెడుతున్నామని తెలిపారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్



మొదటి పేజీ తరువాయి

అల్పాహారం బోండా, మధ్యాహ్నం చికెన్‌తో భోజనం చేశారు. తిరిగి సాయంత్రం అల్పాహారంలో బొప్పాయి తిన్నట్టు విద్యార్థినులు తెలిపారు. కొద్ది సేపటి తర్వాత కొంతమంది విద్యార్థినులకు కడుపు నొప్పి, వికారంగా అనిపించడంతో ప్రిన్సిపాల్ స్వప్నకు తెలి పారు. అమె ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి విద్యార్థినులను వెంటనే తీసుకెళ్లారు. 33 మంది విద్యార్థినులను పరీక్షించి 9 మందిని అడ్మిట్ చేసుకున్నారు. విషయం తెలుసుకున్న మీడియా ప్రతినిధులు ఆస్పత్రికి వెళ్లగా వార్డెన్, ఇతర సిబ్బందితో కలిసి దుర్భాషలాడింది. ఆస్పత్రికి మీరెందుకు వచ్చారంటూ ఫొటోలు తీ యకుండా అడ్డుకున్నారు. ప్రిన్సిపాల్ స్వప్న ను వివరణ కోరగా కడుపునొప్పి ఉందంటే విద్యార్థినులను ముందస్తుగా ఆస్పత్రికి తీసు కొచ్చామన్నారు. డాక్టర్ యాదయ్యను వివ రణ కోరగా 33 మందిని పరీక్షించామని అందులో 9 మందిని ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకున్నామన్నారు. ఫుడ్ పాయిజన్‌తోనే ఇలా అయ్యిందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.



## తెలంగాణలో టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటి పేజీ తరువాయి

నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు టెన్త్ పరీక్షలు జరుగనున్నాయి. సూచించిన ఆయా తేదీల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని బోర్డు తెలిపింది. కాగా, ఇప్పటికే ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు ప్రకటించిన విషయం తెలిసిందే.

| మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు |
|---|
| మార్చి-21న ఫస్ట్ లాంగ్వేజ్ |
| మార్చి-22న సెకండ్ లాంగ్వేజ్ |
| మార్చి-24న ఇంగ్లీష్, |
| మార్చి-26న మ్యాథ్స్ పరీక్ష |
| మార్చి-28న ఫిజిక్స్, |
| మార్చి-29న బయోలాజికల్ సైన్స్ |
| ఏప్రిల్-2న సోషల్ స్టడీస్ పరీక్ష |
| ఏప్రిల్-3 (ఒకేషనల్ కోర్సు-ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1) |
| ఏప్రిల్-4 (ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2) |

## రాష్ట్రంలోని పెద్ద బ్యాంకుల్లో విలీనంకానున్న పలు బ్యాంకులు




మొదటి పేజీ తరువాయి

తెలిసిందే. దీంతో పలు బ్యాంకులు రాష్ట్రంలోని పెద్ద బ్యాంకుల్లో విలీనం కానున్నాయి. తెలంగాణలో ప్రజెంట్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలందిస్తున్నాయి. కాగా.. ఈ రెండు బ్యాంకులు కలిసిపోనున్నాయి. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఏపీజీవీబీ కలవనుంది. ఈ ప్రక్రియ జనవరి 1, 2025 నుంచి ఇది అమల్లోకి రానుంది. ఈ క్రమంలో డిసెంబర్ 28 నుంచి డిసెంబర్ 31 వరకు తమ శాఖపరమైన, ఆన్‌లైన్ సేవలు(UPI, ATM, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఏఈపీఎస్, సీఎస్‌పీ) అందుబాటులో ఉండవని TGB తెలిపింది. ఈ క్రమంలో ఈ నెల 27వ తేదీ లోపు ఆర్థిక లావాదేవీలు పూర్తి చేసుకోవాలని కోరింది.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు

మొదటి పేజీ తరువాయి

అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని పేర్కొన్నది. మరోవైపు ఫార్ములా-ఈ కార్ రేసు అంశంలో మాజీ మంత్రి కేటీఆర్ పాత్రపై విచారణ జరపాలని ఏసీబీకి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇటీవలే లేఖ రాసిన విషయం తెలిసిందే. అవినీతి నిరోధక చట్టం ప్రకారం గవర్నర్ అనుమతి లేఖను కూడా పంపించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో రిజర్వ్ బ్యాంకు అనుమతి లేకుండా విదేశీ సంస్థకు ఏకపక్షంగా నిధుల బదిలీ జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో విచారణ చేసి ఆ వివరాల ఆధారంగా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు.

## తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి మంత్రి ఉత్తమ్ గుడ్ న్యూస్

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. గురువారం అసెంబ్లీ లో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి తరువాత రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా రేషన్ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త రేషన్ డీలర్ షాపులను ఇచ్చేందుకు ప్రభుత్వం సద్ధంగా ఉందని ఒక కొత్త షాపులు వస్తే ప్రస్తుతం ఉన్న పాత డీలర్ షాపులపై ప్రభావం పడుతుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో కొత్తగా 4 వేలకు పైగా తండాలు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు అయ్యాయని వివరించారు. ఈ క్రమంలో అన్ని చోట్ల కాకుండా అవసరం అయిన చోట కొత్త రేషన్ షాపులను ఇవ్వాలని నిర్ణయించామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## రోజు రోజుకు పెరుగుతున్న చలి తీవ్రత

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి పడిపోవడంతో బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ కీలక అలర్ట్ జారీ చేసింది. గురు, శుక్రవారం తెలంగాణలోని పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, జగిత్యాల, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మెదక్, నిర్మల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ఇచ్చింది. ఈ జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. హన్మకొండ, కామారెడ్డి, కరీంనగర్, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, వికారాబాద్, వరంగల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ఇచ్చింది. ఈ జిల్లాలో 11 నుంచి 15 డిగ్రీల వరకు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవనున్నట్లు పేర్కొంది.

## రాజకీయంగా ఎదుర్కోలేకే అక్రమ కేసుల బనాయింపు

మొదటి పేజీ తరువాయి

భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేయడం రాజకీయ అమాయకత్వం తప్ప మరొకటి కాదు. సీఎం రేవంత్ రెడ్డి దయచేసి తెలుసుకోండి. మేము కేసీఆర్ సైనికులం. తెలంగాణ ఉద్యమ పోరాటం నుంచి పుట్టింది. మీ చిల్లర వ్యూహాలు మమ్మల్ని భయపెట్టలేవు. అవి మా సంకల్పానికి మరింత బలం చేకూరుస్తాయి. పోరాటం మాకు కొత్త కాదు.అక్రమ కేసులతో మా గొంతులను నొక్కలేరు అని కవిత పేర్కొన్నారు.

## స్మితా సభర్వాల్‌ను ప్రశ్నించిన ఐఏఎస్ కాళేశ్వరం కమిషన్

మొదటి పేజీ తరువాయి

సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌ల నిర్మాణ అనుమతులపై ప్రశ్నలు అడిగింది. క్యాబినెట్ అనుమతి లేకుండానే జీవోలు వచ్చాయా అని ప్రశ్నించింది. కమిషన్ ప్రశ్నలకు స్మితా సభర్వాల్ తెలియదని సమాధానమిచ్చారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నించింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజ్‌ల అనుమతులకు సంబంధించి ఆయన్ను ప్రశ్నలు అడిగారు. తాను బాధ్యతలు స్వీకరించక ముందే బ్యారేజ్‌ల నిర్మాణం పూర్తయిందని సోమేశ్ కుమార్ బదులిచ్చారు. వాటి అనుమతులు, క్యాబినెట్ తీర్మానాల గురించి తనకు తెలియదన్నారు. ఇతర శాఖల గురించి ఆయన ప్రస్తావించగా... కేవలం బ్యారేజ్‌ల గురించి మాత్రమే చెప్పాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సూచించింది.

## టెండర్ల విచారణకు దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తాం

మొదటి పేజీ తరువాయి

చేయిస్తామని స్పష్టం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు లీజుపై విచారణ జరపాలని హరీశ్‌రావు కోరటం అభినందనీయమన్నారు. సిట్ విచారణను స్వాగతిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా రాణించడానికి కారణం కృష్ణా-గోదావరి నదీ జలాలు, ఓఆర్ఆర్, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, మెట్రో రైలు, ఐటీ, ఫార్మా కంపెనీలు, శాంతిభద్రతలను కాపాడటం, మత సామరస్యాన్ని పెంపొందించడం. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదుగుతుందంటే అందుకు కారణం కాంగ్రెస్సే. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం వల్ల రాష్ట్ర ఆదాయం పెరిగింది. వైఎస్ఆర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్ర ముఖచిత్రమే మారిపోయింది. కాంగ్రెస్ తీసుకున్న విధానపరమైన నిర్ణయాల వల్లే ఆదాయం పెరిగింది. ఎన్నికల ముంగిట ఓఆర్ఆర్‌ను 30 ఏళ్లపాటు లీజుకు ఇవ్వటంపై రాష్ట్రంలో తీవ్ర చర్చ జరిగింది. ఔటర్ రింగ్‌రోడ్డు లీజు టెండర్లపై విచారణ జరిపించేందుకు సిట్ ఏర్పాటు చేస్తాం అని సీఎం తెలిపారు.

## బుక్ ఫెయిర్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తాం



హైదరాబాద్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): రాబోయే రోజుల్లో బుక్ ఫెయిర్ లాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ ను గురువారం ఆయన ప్రారంభించారు. బుక్ స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో పుస్తకాల ప్రాధాన్యత తగ్గుతోందని చెప్పారు. ఈ క్రమంలో భావి తరానికి స్ఫూర్తినివ్వాలని బుక్ ఫెయిర్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. మనం చరిత్ర చదువుకుంటేనే భవిష్యత్‌కు సరైన మార్గాన్ని నిర్దేశించుకోవచ్చని నేటి తరానికి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## అసెంబ్లీ ఎన్నికల్లో ఏం జరుగుతోంది

భారతీయ జనతా పార్టీ కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. కానీ దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం మూడు దశాబ్దాలుగా అధికారం ఆ పార్టీకి అందని ద్రాక్షగా మిగిలిపోయింది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ కలిసి పోటీ చేసినా సరే క్లీన్ స్వీప్ చేసిన కమలదళం అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి చతికిలపడుతోంది. చివరిసారిగా 1993లో గెలుపొందిన ఆ పార్టీ, మళ్లీ ఇప్పటి వరకు అధికారం చేజిక్కించుకోలేకపోయింది.మరో రెండు నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో కమలదళం ఉంది. బీజేపీకి సైంద్ధాంతిక మాతృసంస్థ 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కూడా రంగంలోకి దిగి బీజేపీ గెలుపు కోసం వ్యూహాలు అమలు చేస్తోంది. వరుసగా రెండు పర్యాయాలు గెలిచి అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ను ఈ సారి ఎలాగైనా నిలువరించాలి ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో పార్టీ ఓటుబ్యాంకును కాపాడుకోవడంతో పాటు సామాజిక సమీకరణాలు, భావోద్వేగ అంశాలను తెరపైకి తెస్తోంది.మరోవైపు బీజేపీ, దాని అనుబంధ సంఘాలు, సంఘ్ పరివార్ ఢిల్లీలోని ప్రతి ఇంటినీ చుట్టేసే ప్రయత్నాలు చేస్తున్నాయి. తాజాగా జరిగిన 4 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో హర్యానా, మహారాష్ట్రలో అనూహ్య విజయం సాధించిన కమలదళం ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలుపొంది దశాబ్దాలుగా అందకుండా పోతున్న అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలని చూస్తోంది. ఎన్నికల తేదీలు ఇంకా ప్రకటించక ముందే అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన ప్రాథమిక కసరత్తు ఇప్పటికే పూర్తిచేసింది. త్వరలోనే మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది.ఏ పార్టీకైనా తమ సొంత బలానికి తోడు అభ్యర్థుల బలం కూడా తోడైతేనే విజయం వరిస్తుంది. అందుకే అన్ని రాజకీయ పార్టీలు బలమైన అభ్యర్థుల కోసం గాలం వేస్తుంటాయి. ఈ క్రమంలోనే పార్టీ ఫిరాయింపులు జరుగుతున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల విషయంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేసింది. క్షేత్రస్థాయిలో బలమైన ముద్ర, ఓటర్లలో ఆదరణ కలిగిన నేతలకు టికెట్ ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిసింది. అలాగే వరుసగా 2 పర్యాయాలు ఓడిపోయిన నేతలకు ఈసారి టికెట్ ఇవ్వడం లేదు. మరోవైపు మీనాక్షి లేఖి, పర్వేశ్ వర్మ, రమేశ్ బిధూరి వంటి నగరవ్యాప్త ప్రభావం కలిగిన సీనియర్ నేతలను ఆమ్ ఆద్మీ పార్టీ (ంంఖ)కి వ్యతిరేకంగా ఎన్నికల వాతావరణాన్ని తయారుచేయగలరని అధినాయకత్వం భావిస్తోంది. ఎన్నికల ప్రచారంలో వారికి కీలక బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయి. వారితో పాటు ఆమ్ ఆద్మీ పార్టీని వీడి బీజేపీలో చేరిన రాష్ట్ర మాజీ మంత్రి కైలాష్ గెహ్లోట్‌కు జాట్ సామాజికవర్గంలో గట్టి పట్టుంది. ఆయనను నజఫ్‌గఢ్ నుంచి బరిలోకి దించే అవకాశాలున్నాయి. మాజీ ముఖ్యమంత్రి మదన్‌లాల్ ఖురానా కుమారుడు హరీష్ ఖురానాను మోతీనగర్ నుంచి పోటీ చేయించవచ్చు.మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు కొత్త ముఖాలను పరిచయం చేయడం కోసం సగం స్థానాలను కొత్తవారికి కేటాయించనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అంటే కనీసం 35 స్థానాల్లో కొత్త అభ్యర్థులు బరిలోకి దిగే అవకాశాలున్నాయి. హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో "చావో రేవో" అన్నట్టుగా శ్రమించిన కమలదళం.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను అంతకంటే సీరియస్‌గా తీసుకుని పోరాడాలని చూస్తోంది.ఢిల్లీలో భారతీయ జనతా పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో 30 శాతాన్ని మించిన ఓటుబ్యాంకు ప్రతిసారీ ఉంటోంది. నగరంలోని వ్యాపారవర్గాలు బీజేపీకి ఎల్లవేళలా మద్ధతుగా నిలుస్తున్నారు. వారితో పాటు విద్యాధిక వర్గాలు, కొన్ని సామాజికవర్గాలు బీజేపీకి బలమైన ఓటుబ్యాంకుగా నిలిచాయి. అయితే ప్రత్యర్థి ఆమ్ ఆద్మీ పార్టీ ఏకంగా 50 శాతాన్ని మించి ఓటుబ్యాంకు కైవసం చేసుకుంటున్నప్పుడు ఈ బలం సరిపోదు. అందుకే ఈసారి ఓటుబ్యాంకును విస్తరించుకోవడంపై కమలనాథులు దృష్టి పెట్టారు. తమ ఓటుబ్యాంకు చేజారకుండా కాపాడుకోవడం ఒకెత్తయితే.. కొత్త ఓటుబ్యాంకును సృష్టించుకోవడం మరో ఎత్తు. కొత్త ఓటుబ్యాంకు తయారు చేసుకోవాలి అంటే ప్రత్యర్థి ఓటుబ్యాంకును చెదరగొట్టి తమవైపు ఆకట్టుకోవాలి.ఢిల్లీలోని మురికివాడల్లో నివసించే పేద, నిరుపేద ఓటర్లు ఆమ్ ఆద్మీ పార్టీ (కు బలమైన ఓటు బ్యాంకుగా ఉన్నారు. ఈ క్రమంలో ఢిల్లీలోని 1,194 బస్తీలు, మురికివాడల్లో రాత్రి పూట పార్టీ నేతలు గడిపేలా కార్యక్రమాలు రూపొందించారు. ఇప్పటికే పలువురు నేతలు బస్తీ నిద్రలు చేస్తున్నారు. తద్వారా బస్తీ ప్రజల సమస్యలు తెలుసుకుని, వారికి భరోసా కల్పించవచ్చని భావిస్తున్నారు. ఉచిత పథకాలకు ఆకర్షితులై ఆమ్ ఆద్మీ పార్టీకి ఓటేస్తున్నవారిలో ఇలాంటి బస్తీ ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని పార్టీ నాయకత్వం గ్రహించింది. అందుకే బస్తీ ఓటర్లను లక్ష్యంగా చేసుకుని వివిధ రకాల ప్రచార కార్యక్రమాలను రూపొందించుకుంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించి చెప్పడంతో పాటు వారి అవసరాలకు తగ్గ హామీలను మేనిఫెస్టోలో చేర్చేందుకు ప్రయత్నిస్తోంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ హర్యానా, మహారాష్ట్రలో మాదిరిగా తెరవెనుక అనేక వ్యూహాలను అమలు చేస్తోంది. ఆరెస్సెస్ జాయింట్ జనరల్ సెక్రటరీ అరుణ్ కుమార్ ఢిల్లీలోనే మకాం పెట్టి అనేక సమావేశాలు నిర్వహించారు. బీజేపీ ? ఆరెస్సెస్ మధ్య మెరుగైన సమన్వయం కోసం ప్రయత్నిస్తున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ స్థాయికి తగ్గ నేత ప్రస్తుతం ఢిల్లీ బీజేపీలో లేరని ఆరెస్సెస్‌కు కూడా తెలుసు. అయితే వరుసగా పదేళ్లు అధికారంలో ఉన్న ఆప్ సర్కారుపై ప్రజల్లో ఏర్పడ్డ వ్యతిరేకతను కేజ్రీవాల్‌పై అస్త్రంగా మలచుకోవాలని చూస్తోంది.ప్రజలకు పరిమిత యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఉచిత నల్లా నీరు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ప్రజాకర్షక ఉచిత పథకాలతో ఓటర్లను ఆకట్టుకుంటూ రెండు పర్యాయాలు అధికారం సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ, రోడ్లు, మురుగునీటి నిర్వహణ, తాగునీటి సరఫరా విషయంలో విమర్శలు ఎదుర్కొంటోంది. ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాల కేసు ద్వారా కేజ్రీవాల్‌పై ఇంతకాలం ఉన్న 'నీతి–నిజాయితీ' ముద్ర కూడా చెరిగిపోయింది.కాంగ్రెస్ పార్టీ సైతం పునర్ వైభవం కోసం శ్రమిస్తోంది. ఢిల్లీలో ఆప్ ఎదుగుదల కాంగ్రెస్ పార్టీనే తీవ్రంగా దెబ్బతీసింది. ఆ పార్టీ ఓటుబ్యాంకు పూర్తిగా చెల్లాచెదురైపోయింది. ఈ సారి కాంగ్రెస్ పార్టీ ఆప్‌తో కలిసి పోటీ చేయడం లేదు. తద్వారా మైనారిటీలు, మరికొన్ని వర్గాల ఓట్లను కాంగ్రెస్ చీల్చడం కూడా బీజేపీకి కలిసొచ్చే అవకాశం ఉంది. వీటన్నింటినీ సద్వినియోగం చేసుకుంటే అధికారం చేజిక్కించుకోవడం కష్టమేమిమీ కాదని కమలదళం అంచనా వేస్తోంది.

# ప్రభుత్వ పథకాలు అమలు తెలుసుకున్న పోస్ట్ మాస్టర్ జనరల్ రీజియన్ సుమిత



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): పోస్ట్ మాస్టర్ జనరల్ హైదరాబాద్ రీజియన్ సుమిత అయోధ్య జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మొక్కను అందించారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి బాబురావుతో కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలు, పాస్ పోర్ట్ సేవలు, పింఛన్లు తదితర పోస్టల్ సేవలను అడిగి తెలుసుకున్నారు. నీతి ఆయోగ్ భూపాలపల్లి జిల్లాను ఆకాంక్షాత్మక జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో పోస్టల్ శాఖ నోడల్ అధికారిగా జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ అందిస్తున్న ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ మరియు సర్వీస్ డెలివరీపై దృష్టి సారించి ఈ ప్రాంతాలలో సేవలను సవాళ్లను అధ్యయనం చేయడం గుర్తించిన సమస్యలు పరిష్కరించి విస్తారమైన పోస్టల్ నెట్‌వర్క్ ద్వారా ఈ జిల్లాలో సేవల విస్తరణను మెరుగుపరచడానికి వ్యూహాలను సూచించడం ఈ పర్యటన యొక్క ఉద్దేశ్యమని తెలిపారు. ఈ పర్యటన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలుతో సహా తపాలా సేవలను మరింత లక్ష్యంగా ప్రభావవంతంగా అమలు చేస్తుందని తెలిపారు.

# అంబేద్కర్ని అవమానపరిచిన అమిత్ షా పైన కేసు నమోదు చేయాలి

### ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



హనుమకొండ కేయు, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిపై భారతదేశ హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేయడాన్ని ఖండిస్తూ కాకతీయ యూనివర్సిటీ గ్రంధాలయం దగ్గర ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అమితాషా చిత్రపటలను దహనం చేయడం జరిగింది భారత రాజ్యాంగ పరిధిలో జరిగిన ఎన్నికలలో గెలిచి రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగానికి కట్టుబడి ఉంటా అని చెప్పి ఈరోజు ప్రపంచం మేధావిని అవమానపరచడం సిగ్గుచేటు, భారత రాజ్యాంగం ద్వారా ఎన్నుకోబడ్డ అమిత్ షా భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నమని మంద నరేష్ అన్నారు. అంబేద్కర్ భారత రాజ్యాంగము రాయడం వాళ్లే అమితాషా మంత్రి అయ్యాడని మంద నరేష్ అన్నారు అమితాషా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ నీ అవమాన పరిచ్చినందుకు బహిరంగాను క్షమాపణలు చెప్పకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ కెయు అధ్యక్షులు దూడపాక నరేందర్ నాయకులు అజయ్ రవి కిరణ్ సాయి వెంకటేష్ చంటి శివ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ 2024 జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో సీఎం కప్ 2024 లో భాగంగా జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు చెల్పూర్ గ్రామంలో డివైఎస్ఓ సిహెచ్ రఘు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ అధ్యక్షతన బాలురకు 10 కిలోమీటర్లు, బాలికలకు ఐదు కిలోమీటర్లు సైక్లింగ్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సైక్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బోనాల రాజమౌళి, సెక్రటరీ చాగంటి ఆనంద్, పేట టీఎస్ సెక్రటరీ గట్టి కొప్పుల సురేష్, చేల్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్, మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ కావటి రజిత రవీందర్, మాజీ ఎంపిటిసి మధుకర్, ఎంపిటిసి మల్హాల్ రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, సైక్లింగ్ అసోసియేషన్ కోశాధికారి మల్కాపురం సాంబరాజు, సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు మమత , శ్రీలత, సరిత, జ్యోతి, అన్ని పాఠశాలల పి ఈ టి లు ,సైక్లింగ్ క్రీడాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న జరిగే ఉద్యమ కళాకారుల సదస్సును విజయవంతం చేయండి

### – ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్



జగిత్యాల, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పత్రికా మిత్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ జవ్వాజి శంకర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం మెయిన్ హాల్లో జరగబోయే తెలంగాణ ఉద్యమ కళాకారుల సదస్సుకు మన జగిత్యాల ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామీణ కళాకారులు ఉద్యమ కళాకారులు హాజరై తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యత చాటాలని కోరడం జరిగింది గత ప్రభుత్వాలు తెలంగాణ సాధించడంలో ముందు వరుసలో ఉన్నటువంటి గ్రామీణ ప్రాంత కళాకారులను చిన్నచూపు చూడడం వల్ల వారు సరైనటువంటి ఆదరణకు నోచుకోలేదు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు గ్రామీణ ప్రాంత కళాకారులకు సరైనటువంటి న్యాయం జరుగుతుందని సంపూర్ణమైన విశ్వాసం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సదస్సు విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల గ్రామీణ కళాకారుల ఐక్యత చాటాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నచుపల్లి రెడ్డి జగిత్యాల జిల్లా ఉద్యమ కారులు ఉపాధ్యక్షులు రాగుల రాజు,తన్నీరు సత్యం రావు జనగాం రాజి రెడ్డి కొండ్రా ప్రేమ్ కుమార్ అరుముల్లా ఉమేందర్ ,భారతపు లింగారెడ్డి గాజుల శ్రీనివాస్ ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు బొక్క గంగాధర్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల సతీష్ కండల్లే అంజి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ప్రాంగణంలో ధర్నా

### ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



దేవరకద్ర, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ లో అంభేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షుల మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎందుకు స్పందించట్లేదో తెలపాలని అన్నారు. పార్లమెంట్‌లో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర మంత్రివర్గం నుంచి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# మాల మహానాడు నాయకులు ముందస్తు అరెస్ట్




ఆత్మకూర్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాల మహానాడు నాయకులను ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ముందస్తు అరెస్టు చేశారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టిన అసెంబ్లీ ముట్టడి జరిగి తీరుతుందని మండల అధ్యక్షులు రఘు అన్నారు. అరెస్టును నిరసిస్తూ స్టేషన్లో నిరసన తెలిపారు మాల మహానాడు నాయకులు బాలరాజు, కుమారస్వామి, పురేందర్, రాముతో పాటు పలువురు ఉన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం



మక్తల్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ మండల కేంద్రంలో గురువారం రోజు అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల పరిధిలోని అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలి



### మేయర్ శాంతికోటేష్ గౌడ్

జవహర్ నగర్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్)::పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలని, మెనూ ప్రకారమే వంటలు చేయాలని, లేనిపక్షంలో సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని మేయర్ శాంతి హెచ్చరించారు. జవహర్ నగర్ కార్పొరేషన్లోని ప్రభుత్వ పాఠశాలలను మేయర్ శాంతి ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థులకు అందించే భోజనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శాంతి మాట్లాడుతూ విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం తీసుకున్నప్పుడే శారీకంగా, మానసికంగా ఎదుగుదల ఉంటుందని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు ప్రావీణ్యం చూపించాలని తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు భోజనాలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ అజామోహినుద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నాగారం, డిసెంబర్ 19 ( తీన్మార్ న్యూస్): మున్సిపాలిటీ 5వ వార్డులోని అన్నపూర్ణ ఎంక్లేవ్, శివసాయి ఎంక్లేవ్ లో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఇందులో భూగర్భ మురుగు నీటి కాలువ, సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టనున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలోని ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా ప్రణాళికబద్ధంగా పనులు చేపడుతమన్నారు. ప్రతి వార్డులో సమస్యలు లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు సత్తయ్య, కాలనీవాసులు నాగార్జున, వేణుగోపాల్, జంగారెడ్డి, రవీంద్రబాబు, వీరన్న కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో టోర్నమెంట్ కం సెలక్షన్స్

ములుగు జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశముల ప్రకారం సీఎం కప్ 2024 క్రీడల పోటీలు గ్రామస్థాయిలో మండల స్థాయిలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులను జిల్లా స్థాయిలో టోర్నమెంట్ కం సెలక్షన్స్ నిర్వహిస్తామని స్పోర్ట్స్ అథారిటీ వారు ఆదేశించినారు. ఇట్టి ఆదేశముల ప్రకారంగా మండల స్థాయిలో సెలెక్ట్ అయినటువంటి క్రీడాకారులతో జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగు తుంది మరియు జిల్లా స్థాయిలో నిర్వహించ వలసిన క్రీడలను క్రీడాకారులు స్వయంగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసినటు వంటి క్రీడాకారులు దిగువ తేదీలలో క్రీడలను నిర్వహించుటకు సన్నహాలు చేసియున్నాను కావున ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసినటువంటి క్రీడాకా రులు టీఎస్ డబుల్ ఆర్ ఎస్ జాకారంలో ఈ తేదీల ప్రకారంగా హాజరయ్యే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు గమనించ వలసిందిగా యువజన క్రీడల అధికారి తులా రవి ఆదేశించడం జరిగింది. జిల్లా స్థాయిలో గెలుపొందిన మరియు సెలెక్ట్ అయిన వారిని స్టేట్ లెవెల్ లో పంపించడం జరుగుతుంది. బేస్బాల్ నెట్ బాల్ స్విమ్మింగ్ బాస్కెట్బాల్ వాలీబాల్ రెజ్లింగ్ ఫుట్బాల్ సైక్లింగ్ జూడో బిలియన్స్ అండ్ స్నూకర్ జిల్లా స్థాయిలో సెలక్షన్ కం టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది డిసెంబర్ 20 తేదీలలో వాలీబాల్ బేస్బాల్ నెట్ బాల్ స్విమ్మింగ్ బాస్కెట్బాల్ మరియు వాలీబాల్ 21 .12 .2024 రోజున కూడా నిర్వహిం చడం జరుగుతుంది. అదేవిధంగా 22 .12 .2024 తేదీలలో రెజ్లింగ్ ఫుట్బాల్ సైక్లింగ్ జూడో బిల్లెట్స్ అండ్ స్నోకర్స్ నిర్వహిం చడం జరుగుతుంది పైన తెలుపబడినటువంటి తేదీల ప్రకారము క్రీడాకారులు పాల్గొన వలసిందిగా కోరనైనది ములుగు జిల్లా యువ జన క్రీడల శాఖ అధికారి తుల రవి ఒక ప్రకటనలో తెలిపినారు.

# విద్యతోపాటు క్రీడల్లో అధిక ప్రాధాన్యత కల్పించాలి





మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): క్రీడలు మనలో సంకల్పశక్తి, ఒడిదుడుకులను అధిగమించే సామర్థ్యాన్ని పెంచి, ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియం నందు జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, జిల్లా స్థాయి సీఎం కప్ 2024 క్రీడా పోటీలకు అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి,తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము గ్రామీణ, పట్టణ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడానికి తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాకుండా విద్యా, వ్యక్తిత్వ వికాసానికి, క్రీడల ద్వారా టీం వర్క్, నాయకత్వం, సంకల్పశక్తి వంటి అనేక విలువలు నేర్చుకోవచ్చని, ఇవి ప్రొఫెషనల్ జీవితంలో మరింతగా ఉపయోగపడతాయని అన్నారు. వ్యక్తిగతంగా విజయం సాధించడం కంటే టీమ్‌గా కలిసి పని చేయడం చాలా ముఖ్యమని, అధికారుల పనితీరులో కూడా ప్రతిబింబిస్తుందని అన్నారు. ప్రస్తుతకాలంలో పెరుగుతున్న పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడి అధికమవుతున్న నేపథ్యంలో క్రీడలు మన ఆలోచనా విధానాన్ని మెరుగుపరుస్తాయని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడాస్ఫూర్తి, సంకల్పశక్తి, ఒడిదుడుకులను ఎదుర్కొనే సామర్థ్యం క్రీడల ద్వారా పెరుగుతాయని, ఇవి మన జీవితంలో ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. గ్రామ, మండల స్థాయిలో గెలిచి జిల్లా స్థాయికి ఎంతో కష్టపడి వచ్చిన క్రీడాకారులు, అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో కూడా గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకోని రావాలని ఆకాంక్షించారు. క్రీడలు కేవలం వినోదం కాదనీ ప్రతిభను మరింత ఎత్తుకు తీసుకెళ్లే వేదిక కావాలని, ఆ తర్వాత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం మండల స్థాయి కబడ్డీ,వాలీబాల్ ఫైనలిస్టులను, బాలురు, బాలికలను జిల్లా కలెక్టర్ ప్రశంసించి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా క్రీడల అధికారినీ జ్యోతి, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, పి.ఈ.టి లు, నయిమ్ శంకర్ నాయక్ పద్మావతి,ఐలయ్య, సునీత , క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ గారికి ఘణనివాళి

**– ముదిరాజ్ హక్కుల పోరాట దిక్సూచి కొరివి కృష్ణ స్వామి**

**– జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు**



చిన్నకోడూర్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): హైదరాబాదును దేశానికే ఆదర్శనంగా తీర్చిదిద్దిన మహోన్నతమైన వ్యక్తి కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ అని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ గారి వర్ధంతిని పురస్కరించుకొని గురువారం నాడు చిన్నకోడూరు మండల కేంద్రంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా రైతుబంధు మాజీ డైరెక్టర్ మేడికాయల వెంకటేశం ముదిరాజ్ తో కలిసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ తొలి మేయర్ గా కృష్ణ సార్ ముదిరాజ్ హైదరాబాద్ యొక్క దశ దిశలను నిర్ణయించి భారతదేశానికే హైదరాబాదును ఆదర్శంగా తీర్చి దిద్దడం వల్లే ఇవాళ తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ ఆయువుపట్టుగా నిలిచిందని వారు అన్నారు. ముదిరాజ్ జాతి కోసం ఆనాడే రాష్ట్ర సంఘం ఏర్పాటు చేసి ముదిరాజ్ హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మేడికాయల వెంకటేశం, జంగిటి ఆనందం, చెరుకు నారాయణ, ఇట్టమేన శ్రీశైలం, ఇట్టమేన బాబు, యువ నాయకులు పడితే లింగం, కొత్త బాలరాజ్, రాగిరి చెంద్రం, నిమ్మల శేఖర్, బాల్లింగ్ రమేష్, చెరుకు ఎల్లేశ్, యాట పెద్ద రాజు, గడ్డమీది రాజేశం, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆశ్రమపాఠశాల సందర్శన

**– వనాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయం**



వెంకపూపూర్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): గురువారం తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ–శిశుసంక్షేమశాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) ఆదేశాలమేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు గురువారం వెంకటాపూర్ (రామప్ప) మండలంలోని బూరుగుపేట గ్రామంలోని బాలుర ఉన్నత ఆశ్రమ పాఠశాలను సందర్శించిన యువజన కాంగ్రెస్ మరియు ఎన్ఎస్యూఐ నాయకులు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలకు డైట్ చార్జీలు పెంచి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తూ, నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేయడం జరిగింది. అలాగే, ఇవన్నీ విద్యార్థులకు వివరిస్తూ, గురుకుల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను పాఠశాల యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అభివృద్ధి కావాలంటే పైస్థాయికి చేరవేసి,ముందడుగు వేసే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే 10 వ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన



విద్యార్థులకు అనుకున్న కళాశాలలో సీట్స్ ఇప్పిస్తామని కూడా వెల్లడించారు. అలాగే, మధ్యాన భోజనం సమయంలో విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటుచేసుకుని భోజనం రకాన్ని కూడా పరిశీలించారు. అనంతరం ప్రహరీగోడ మరియు అనేక ఇతర అంశాలపై చర్చచేసి, అవి కూడా పైస్థాయికి చేరుస్తూ, అభివృద్ధిపథంలో నడిపిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి అశ్విన్ రాథోడ్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి,జిల్లా యూత్ కార్యదర్శి ప్రంజల్, జిల్లా యూత్ అధికార ప్రతినిధి నేపాల్ రావు, యూత్ జిల్లా కోశాధికారి అన్వేష్, యువజన కాంగ్రెస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు–కట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్, ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షులు పూసాల పవన్, ములుగు మండల యూత్ ఉపాధ్యక్షులు కాసర్ల రాజు పటేల్, వెంకటాపూర్ మండల యువజన నాయకులు–ఖాజా,నాగరాజు మరియు జిల్లా,మండల యువజన మరియు ఎన్ఎస్యూఐ నాయకులు హాజరై విజయవంతం చేశారు.

# నిర్దేశిత సమయంలోగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేయాలి

**– ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరు పర్యవేక్షణ**

**– జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్**





జనగామ జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): గురువారం, జిల్లాలోని శామీర్పేట్, అలాగే బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామాల్లో కొనసాగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్వేయర్ లు చేస్తోన్న సర్వే సరళిని పరిశీలిస్తూ క్రమబద్ధతతో పని చేయాలని ఆదేశించారు. అదే విధంగా తానే స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి, సొంత స్థలం కలిగి ఉన్నారా.. నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా? అని తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారి సొంత ఇంటి కలను నిజం చేసేందుకు గాను చేపట్టిన ఈ సర్వేను సజావుగా నిర్వహించాలని సూచించారు. నిర్దేశిత సమయంలోగా ఈ సర్వే ప్రక్రియను పూర్తిచేయాలని తెలిపారు. ఈ పర్యవేక్షణలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ ప్రకాష్ రావు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణం కోసం రైతులకు తప్పని తిప్పలు

**– నో డ్యూ కోసం రైతుల అవస్థలు**





ఆత్మకూర్, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): రైతు రుణం కోసం తిప్పలు తప్పడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు వనపర్తి జిల్లా అమరచింత మండలం తుక్య నాయక్ తాండకు చెందిన పాండు నాయక్ బ్యాంకు లోన్ కోసం నో డ్యూ కొరకు రెండు రోజుల నుంచి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం దగ్గరకు వెళ్లగా బ్యాంకుకు తాళం ఉన్నట్లు పాండు నాయక్ తెలిపారు. నో డ్యూ పై సంతకం ఇతర బ్యాంకులో లోన్ ఇస్తున్నామంటున్నారని అన్నారు. బ్యాంకు సిబ్బంది లేకపోవడంతో మాకు తీవ్ర అవస్థలు తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఇట్టి సమస్యపై అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.

# తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బొల్లెపాక రాజేష్





హన్మకొండ, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మాదిగ జర్నలిస్ట్స్ ఫోరమ్ రాష్ట్ర కమిటీ, హన్మకొండ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు బొల్లెపాక రాజేష్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు ప్రకటించింది. ఈ మేరకు ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బూరుగుల నాగేందర్ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ముచ్చట్లు తెలుగు దినపత్రిక సంపాదకుడు అయిన బొల్లెపాక రాజేష్, జర్నలిజం రంగంలో ఉన్నత సేవలు అందించడంతో పాటు మాదిగ సమాజ అభ్యున్నతికి చేసిన కృషిని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాగేందర్ తెలిపారు. రాజేష్, హన్మకొండ జిల్లాలో ఒక సామాజిక కార్యకర్తగా ప్రజల మన్ననలు పొందారు. ఆయన అనుభవం, జర్నలిజం రంగంలో నైపుణ్యం, మాదిగ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి, ఫోరమ్ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడానికి దోహదపడుతుందని ఫోరమ్ కమిటీ పేర్కొంది. రాజేష్ మాట్లాడుతూ,ఈ బాధ్యతతో సమాజ సేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగుతానన్నారు. మాదిగ జర్నలిస్టుల హక్కులను పరిరక్షించడంలో, వారి అభ్యున్నతికి కృషి చేయడంలో నా సహకారం కొనసాగుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు బూరుగుల నాగేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ముత్తూట్ మైక్రో ఫిన్ లో ఉద్యోగ అవకాశాలు

**జిల్లా ఉపాది అధికారి టి. రజిత**

మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో, ముత్తూట్ మైక్రో ఫిన్ లిమిటెడ్ కంపెనీ నందు మహబూబాబాద్, ఇల్లందు, కొత్తగూడెం బ్రాంచ్ లలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులకు గాను అర్హత కల్గిన నిరుద్యోగ స్త్రీ, పురుష అభ్యర్థులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 21.12.2024 న జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత తెలిపారు. అభ్యర్డులు డిగ్రీ, ఆ పైన విద్యార్హతలు కలిగి 20-30 మధ్య వయసు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్డులు తేది: 21.12.2024 న ఉదయం 10.30 గం. ల నుండి మద్యాహ్నం 2.00 గం.ల వరకు జిల్లా కేంద్రంలోని కురవి రోడ్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్), రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, నందు గల జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మరిన్ని వివరాలకు సంజీవ్, ఫోన్ నెం. 9037957941, శంకర్ ఫోన్ నెం. 9948117530 లలో సంప్రదించి వివరాలు పొందవచ్చునని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# భారాస పార్టీ కార్యకర్తలకు అన్ని వేళలో అండగా ఉంటుంది

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవింద్ నాయక్**





ములుగు, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): జాకారం గ్రామానికి చెందిన కాలే సంపత్ గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతుండగా స్థానిక నాయకుల సమాచారంతో విషయం తెలుసుకొని అతని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని ఏమి అధైర్య పడవద్దు అని చెప్పి భరోసా ఇచ్చారు.ఏదైనా అవసరం ఉంటే పార్టీ,పార్టీ తరపున నాయకులు మేము మీకు అండగా ఉంటాం అని అన్నారు. భారాస మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అంకుష్ కుమారునికి యాక్సిడెంట్ కాగా అతని ఇంటికి వెళ్లి వారి కుమారుడిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, భాధలు,ఎమైన అవసరాలు ఉంటే వారికి ఎల్లవేళలా భారాస పార్టీ,పార్టీ నాయకులు అంటారు అని పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా ఆందోళన,అధైర్య పడవద్దు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జాకారం గ్రామ శాఖ అధ్యక్షుడు గంద్రత్ దామోదర్, మాజీ సర్పంచ్ దాసరి రమేష్,ములుగు మండల మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు అంకూస్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాసమల్ల సురేందర్, బండారి రమేష్ కొమ్మరాజు వెంకన్న,సుధమల్ల రవీందర్, పల్లెర్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# విన్నపాలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం

**– ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్**
**– షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక బహిరంగ విచారణ**
**– షెడ్యూల్డ్ కుల సంఘాల నుంచి 135 దరఖాస్తుల స్వీకరణ**



హనుమకొండ జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో గురువారం షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక అధ్యయనం కోసం వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 135 వినతులు, అభ్యర్థనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు, వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. బహిరంగ విచారణ జరగకంటే ముందు హనుమకొండ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఏకసభ్యకమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. పలు అంశాలను చర్చించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఘనంగా సన్మానించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాల్ పల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు. హసన్పర్తి మండలం సుబ్బాయ పల్లి ఎస్సీ కాలనీ సందర్శన హసన్పర్తి మండలం సుబ్బాయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల డిఎస్సి డివో, ఎస్ డబ్ల్యూ ఓ లు, ఎస్సీ, ఎస్టి, విజిలెన్స్ కమిటీ మెంబర్ ఈవి శ్రీనివాస్ రావు, పలువురు జిల్లా అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాకాహారమే మానవులకు సరియైన ఆహారం

**ఘనంగా శివ సాయి పిరమిడ్ ధ్యాన మందిరం పంచమ వార్షికోత్సవం**
**అలరించిన సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు**



సూర్యాపేట, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): శాకాహారమే మానవులకు సరైన ఆహారం అని, ధ్యానం వలన శారీరక ఆరోగ్యం మానసిక ప్రశాంతత ఏకాగ్రత జ్ఞాపకశక్తి పెరుగుతోందని రాజమండ్రి పి ఎస్ ఎస్ ఎం విశిష్ట అతిథి నాదయోగి బిరుదాంకితులు గణేష్ తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో గల శివ సాయి పిరమిడ్ ధ్యాన మందిరం పంచమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిరమిడ్ లో ధ్యానం చేసినప్పుడు , పిరమిడ్ శక్తి వలన శరీరంలో విద్యుత్ అయస్కాంత జీవన రసాయన చర్యలు జరిగి దేహంలోని ప్రతి కణం శుభ్రపరచడం జరుగుతుందని, అన్ని అవయవాల కణజాలం యొక్క సామర్థ్యం పెరిగి అఖండమైన మానసిక వికాసం కలుగుతుందని ,తద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఆనందంగా జీవించగలమని వివరించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సంగీత నాద ధ్యానం తో పాటు అన్నమాచార్య భక్త రామదాసు కీర్తనలు ఆనందోబ్రహ్మ సాంస్కృతిక కార్యక్రమాలు, గ్రాండ్ మాస్టర్ మన్యం హరిప్రసాద్ చే స్పిరిచ్యు వల్ రియాలిటీ షో నిర్వహించారు. శాకాహారమే అమృత ఆహారమని జంతు బలులు అన్నవి అనాగరిక మూర? ఆచారాలు మూడవిశ్వాసాలు అన్నారు. దైవత్వం నిండిన ఏ దేవతా స్వరూపం కూడా రక్తాన్ని ఇష్టపడదని, దేవతల పేరు మీద జరిగే జంతుబలులు అన్నవి అనాగరిక మూర? ఆచారాలు మూఢవిశ్వాసాలు అన్నారు. భూమిపై ఎవరిచే ఏ జీవి హింసింపబడిన వాటి మరణ వేదన మనకు శాపంగా మారుతుందని అన్నారు. వాటి కర్మలను మరో జన్మలో విధిగా అనుభవించాల్సిందేనని తెలియజేశారు. మూగజీవాలైన కోడి, మేక, చేప, రొయ్య మన ఆహారం కోసం పుట్టలేదని అవి వాటి జీవన పరిమాణం కోసమే పుట్టిన ఆత్మ స్వరూపాలని తెలుసుకొని జీవించడమే సరి అయిన మరి శాస్త్రీయమైన జీవన విధానం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ సాయి పిరమిడ్ ట్రస్ట్ కమిటీ అధ్యక్షులు తోట నాగమణి ప్రధాన కార్యదర్శి గుండా వెంకటేశ్వర్లు,కోశాధికారి చందా విశ్వం,జాయింట్ సెక్రటరీ మాను పూరి దయాసాగర్,ఉపాధ్యక్షులు కక్కిరేణి చంద్రశేఖర్,కక్కిరేణి రవిచంద్ర, గౌరవాధ్యక్షులు కోటగిరి రాధాకృష్ణ సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్ తోట శ్యాం ప్రసాద్ పెద్దిరెడ్డి గణేష్ తోట రమేష్ సవరణ సత్యనారాయణ తోట సత్యనారాయణ కర్నాటి నాగేశ్వరరావు,వెంపటి నాగరాజు, సింగరకొండ శ్రవణ్ కుమార్, బొలిశెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై కేజీ వీల్స్ తిరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించడానికి జాతీయ రహదారి పక్కల ఉన్న గ్రామాలలో పోలీసు కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. అటవీ ప్రాంతం ఉన్న ప్రాంతాల్లో నెమ్మదిగా వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని రవాణా శాఖాధికారికి సూచించారు. ట్రాఫిక్ నియంత్రణకు పనిచేసే ట్రాఫిక్ కానిస్టేబుల్ మైకులు మరియు కూలింగ్ హెల్మెట్లు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. ఇల్లందు క్రాస్ రోడ్ లో లైటింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ కాశయ్య, నేషనల్ హైవేస్ ఈ ఈ యుగంధర్, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా రవాణా శాఖ అధికారి సదానందం, డి సి హెచ్ ఎస్ రవిబాబు మరియు ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సకల జనులకు మార్గదర్శి అంబేద్కర్

**– డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి**
**– అమిత్ షా వ్యాఖ్యలపై డివైఎఫ్ఐ ఖండన**



దామెర, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. దామెర మండల కేంద్రంలో జరిగిన డివైఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో కేంద్రమంత్రి అమిత్ షా వ్యాఖ్యలు ఖండించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. సకల జనులకు సర్వహక్కులను ప్రసాదించి బాధ్యతలను అప్పజెప్పి మార్గదర్శిగా నిలిచిన అంబేద్కర్ భారతీయ సమాజానికి ఆరాధ్యుడని, పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును సరైంది కాదని, ఒంటినిండా మనువాద భావజాలాన్ని నింపుకొని అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడడం ఈ దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని, దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు హక్కుల పరంగా బాధ్యతల పరంగా రక్షణలను కల్పిస్తూ వారి ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం సర్వోన్నతమైనదని అది జీర్ణించుకోలేని మనువాదపాలకులు కులాధిపత్య, మతాధిపత్య భావజాలాన్ని విస్తరింప చేయడానికి సమ సమానత్వాన్ని ఆకాంక్షించిన అంబేద్కర్ ని విస్మరిస్తున్నారని ఇది భారత రాజ్యాంగ ఆకాంక్షలకు వ్యతిరేకమని, దేశ ప్రజలు జీవించడానికి కావలసినటువంటి జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం ఇలా అనేక రకాలైన ప్రజాస్వామిక విలువలను అందించిన మహనీయుడు అంబేద్కర్ ని "స్మరించడం" ఏ నేరం కిందికి వస్తుందో అమిత్ షా రుజువు చేయాలన్నారు. అంబేద్కర్ శాస్త్రీయమైన ఆలోచన లను అమలు చేయకుండా అశాస్త్రీయమైన మనువాద భావజాలాన్ని పదేపదే పార్లమెంట్ లో ప్రస్తావించడం అమిత్ షా అనాగరికమైన ఆలోచనలకు నిదర్శనం అన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ, చిరంజీవి, మండల నాయకులు ఇమ్మడి తేజ్ పాల్, సాధం సాయి కృష్ణ, బండి రాజకుమార్, కే. నాగచైతన్య, బి.శివకుమార్, విష్ణువర్ధన్, సాయికుమార్ వర్షిత్ ,సురేష్, తుషార్, పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ అంశంపై బహిరంగ విచారణ




వరంగల్ జిల్లా, డిసెంబర్ 19 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ అంశంపై ఐడిఓసి హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బహిరంగ విచారణకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమిస్గంగా నియమించిన రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను వరంగల్ జిల్లా కలెక్టర్ హనుమకొండ ఇంచార్జీ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూల మొక్కలతో మర్యాదపూర్వకంగా
కలిసి స్వాగతం పలికారు. ఐ డి ఓ సి హనుమకొండలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ బహిరంగ విచారణలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల ఏక సభ్య విచారణ కమిషన్ డాక్టర్ జస్ట్ షమీమ్ అక్తర్ పాల్గొని బహిరంగ విచారణ చేపట్టడమైనది. వారితో పాటు ఏకసభ్య కమిషన్ అదనపు సెక్రటరీ సి శ్రీధర్, హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , ఉమ్మడి జిల్లాల జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖల అధికారులు పి.భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు. ఈ బహిరంగ విచారణలో మాలలు మాదిగలు బుడగజంగాలు, బైండ్ల, పంబాల, మెహతార్, నేతకాని, చిందు, మోచి తదితర కులాలకు సంబంధించిన సభ్యులు కమిషన్ ముందు హాజరై స్వయంగా వారి అభిప్రాయాలను విన్నవిస్తూ దరఖాస్తులు సమర్పించడ మైనది. ఎస్సీ ఉపకులాలకు సంబంధించిన దరఖాస్తులు మొత్తం 135 దరఖాస్తులు స్వీకరించడమైనది. ఎస్సీ వర్గీకరణ అనేది కొన్ని కులాలకు నష్టం వాటిల్లుతుందని, మరికొన్ని కులాలకు లాభం చేకూరుతుందనే వాదన వినిపించడమైనది. ఏబీసీ వర్గీకరణ త్వరగా చేపట్టాలని మాదిగ సామాజిక వర్గానికి సభ్యులు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఏ బి సి మాత్రమే చేపట్టాలని మాలలు ,మాదిగలు, మిగతా ఉప కులాలను మూడు వర్గాలుగా చేసి ఏ బి సి గా మాత్రమే చేస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తూ దరఖాస్తులు సమర్పించడమైనది. అన్నదమ్ముల్లా కలిసి ఉంటే ఎస్సీ ఉపకులాలను వర్గీకరణ పేరుతో విడగొట్టి రాజకీయం చేస్తున్నారని మేము కలిసి ఉండటానికి ఇష్టపడుతున్నామని, తెలంగాణ రాకముందు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించడమైనదని, ప్రస్తుతము తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు ఉండాలని పార్లమెంట్ లో బిల్లు ఆమోదింప చేసి చట్ట భద్రత కల్పించాలని మాలలు మాల ఉప కులాల వారు వారి అభిప్రాయాలను వినిపించడమైనది. మాలలు కులవృత్తి అనేది లేకుండా కేవలం ఉద్యోగ ఉపాధి, సంక్షేమ పథకాల అభివృద్ధి యే వాళ్ల జీవనోపాధి గాకొనసాగుతున్నందున ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సిందిగా మరికొంతమంది అభిప్రాయాన్ని వినిపించడమైనది. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల విచారణ కమిషన్ డాక్టర్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను స్వీకరించి వారి అభిప్రాయాలను కమిషన్ స్వయంగా పరిశీలించి పర్యవేక్షించి ప్రభుత్వానికి నివేదికలు అందజేయగలరని ఈ సందర్భంగా అన్నారు. ఈసందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్, హనుమకొండ జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ లో వచ్చిన భేదాభిప్రాయాను స్వయంగా పరిశీలించి పర్యవేక్షించుటకు రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ ను నియమించి షెడ్యూల్ కులాలకు సంబంధించిన అన్ని కులాల వారికి న్యాయం జరిగేందుకు కమిషన్ ను నియమించడ మైనదని, కమిషన్ చేపట్టిన బహిరంగ విచారణలో భాగంగా సేకరించిన దరఖాస్తులను పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తారని, ఈ యొక్క బహిరంగ విచారణను ప్రశాతంగా జరిగేందుకు సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం హసన్పర్తి మండలం సుబ్బయ్య పల్లి ఎస్సీ కాలనీ నీ అధికారులతో పాటు సందర్శించి వారి జీవన విధాన పరిస్థితులను వారి ద్వారా స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ కేటగిరీలో ఉన్న వివిధ కులాలకు సంబంధించిన ప్రజలు తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రాయచూర్ జిల్లా రైతు సంఘాల నాయకుల నిరసన..



క్రిష్ణా : తెలంగాణ రాష్ట్రంలో పండించిన వడ్లను కర్ణాటక రాష్ట్ర మార్కెట్ లో అమ్ముకోవడానికి విడిచిపెట్టబోమని రాయచూర్ జిల్లా రైతు సంఘాల నాయకులు నిరసనకు దిగారు. నారాయణ పేట జిల్లా కృష్ణా మండల కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర సరిహద్దున కృష్ణ నది బ్రిడ్జ్ పై గురువారం ఉదయం కర్ణాటక రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కర్ణాటక వరి ధాన్యానికి రాష్ట్రంలోకి రానివ్వకుండా నిర్బంధమును చేయడంతో ఈ ప్రాంత రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అదే గాక కర్ణాటక వరి ధాన్యాన్ని సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, కర్ణాటక రాయచూరు, యాదగిరి జిల్లాల రైతు సంఘాలు వందలాది వరి ధాన్యపు లారీలను ట్రాక్టర్లను రోడ్డుపై ఆపి నిరసన తెలిపారు, కర్ణాటక ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం ఇరు రాష్ట్రాల్లో పండించిన ధాన్యాలను క్రయవిక్రయాలు జరుపుకోవడానికి ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు, లేకపోతే కర్ణాటక రాష్ట్రంలో తెలంగాణలో పండించిన వరి ధాన్యాలను రానివ్వకుండా అడ్డుకట్టు వేస్తామని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు, వెంటనే ప్రభుత్వాలు స్పందించి దీనిపై త్వరలోనే చర్యలు చేపట్టాలని లేనియెడల ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు, తదనంతరం నిరసనన్ని విరమించు కున్నారు, ఈ సందర్భంగా వరి లారీ ట్రాక్టర్లతో పాటు ఇతర వాహనాలు రోడ్డుపై ట్రాఫిక్ జామ్ కావడంతో ఇబ్బందులకు గురయ్యారు.

# ఆదిలాబాద్ ఫారెస్ట్ ఆఫీస్ ఎదుట ఆదివాసీల ఆందోళన..



ఆదిలాబాద్ టౌన్: వన్యప్రాణులకు వేటారని అమాయక ఆదివాసీలను అటవీ శాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు గోడం గణేష్ అన్నారు. ఆదివాసిని భయభ్రాంతులకు గురిచేసి చెయ్యని తప్పుకు ఒప్పుకునేటట్టు ప్రయత్నాలు చేస్తున్నారని ఇలాంటి చర్యలకు పాల్పడిన ఫారెస్ట్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం అటవీ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అటవీ శాఖ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తు హోరెత్తించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడి చేరుకొని కార్యాలయం లోనికి వేళ్లకుండా గేట్లను మూసి వేశారు. ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ ఆదిలాబాద్ రూరల్ మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన మేకల కాపరి మడావి రామకృష్ణని అటవీ జంతువును వేటారనే నేపథ్యంతో ఉదయం తీసుకువచ్చి నీరు ఆహారం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టారన్నారు. అటవీని కాపాడకుండా అమాయక ఆదివాసులను పట్టుకుంటున్నారని ఆరోపించారు. అటవీ శాఖ అధికారితో పాటు ఎస్ఆర్ ను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసులపై చిరుత పులి, పెద్దపులి దాడి మరోవైపు ఫారెస్ట్ అధికారుల దాడులు జరుగుతున్నాయన్నారు. ఆదివాసుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై స్పందించి దీనికి సంబంధించిన ఫారెస్ట్ రేంజ్ డిఎఫ్ఓ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఘటనపై ఎస్ఆర్ఓ గులాబ్ సింగ్ వివరణ ఇచ్చారు. సిరికొండ గ్రామానికి మేకల కాపరి నీలుగాయిని వేటారని తమకు అజ్ఞాత వ్యక్తి సమాచారం ఇచ్చారన్నారు. దాని ఆధారంగానే మడావి రామకృష్ణని విచారణ నిమిత్తం తీసుకువచ్చామన్నారు. విచారణలో జగన్నాథ్ అనే వ్యక్తి స్టేట్మెంట్ తీసుకున్నామని తెలిపారు. విచారణ సమయంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఆందోళనలు చేయడం సరికాదన్నారు. బలవంతంగా ఎవరిపై కూడా కేసులు నమోదు చేయమని స్పష్టం చేశారు. విచారణలో తప్పు చేసిన వారిపై చర్యలుంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్, కొల్లామ్ సంఘం రాష్ట్ర నాయకులు సోనేరావ్, జిల్లా విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు వరుణ్, రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు బుజంగ్ రావ్, మండల అధ్యక్షులు ముకుంద్, మడవి బాపూరావు, మేస్రం దినేష్ గేడం ఆనంద్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ :బాల్య వివాహ్ ముక్త్ భారత్ అవగాహన ముగింపు కార్యక్రమం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేస్తే కుటుంబ సభ్యులపై, వివాహాలు జరిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఈ సంవత్సరం అధికారులు నిలిపివేసిన 15 బాల్య వివాహాలకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిపించినా, ప్రోత్సహించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్య వివాహ నిర్మూలన అధికారులుగా ఉన్న ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. 'బాల్య వివాహ రహిత భారతదేశం, కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం హర్షణీయమన్నారు. బాలల హక్కులు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ఉపాధ్యాయులు, అంగన్ వాడీలు,ఆశా వర్కర్లు, ప్రజలు భాగస్వామ్యం కావాలని సూచించారు బాల్ వివాహ్ ముక్త్ భారత్' కోసం క్షేత్ర స్థాయిలో ప్రచారం చాలా ముఖ్యమన్నారు. స్వచ్ఛంధ సంస్థలు, అధికార యంత్రాంగం కలసి పని చేస్తే బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు. చైతన్యంతోనే ఈ బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమన్నారు. బాల్య వివాహాల విషయంలో బాలికలు బలి అవుతున్నారని అభిప్రాయపడ్డారు.బాల్య వివాహాల నిర్మూలనకు ఇదివరకే ఉన్న విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ విసిపిసి,లను బలోపేతం చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ కమ్యూనిటీల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ చట్ట ప్రకారం తీసుకునే చర్యలను గురించిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబితా, డిసిపిఓ పర్వీన్, సి డబ్ల్యు సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, ఆర్డీవోలు ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

# ఆశాలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**- పని భారం తగ్గించాలని డిమాండ్ : తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి**
**- జగిత్యాలలో భారీ ర్యాలీ**
**- సిరిసిల్లలో ఆశాల బస్సు జాతాకు ఘనస్వాగతం**



సిరిసిల్ల/ జగిత్యాలటౌన్: ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15 నుంచి యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుజాతా సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల్లో కొనసాగింది. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బస్సుజాతా బృందానికి పెద్ద ఎత్తున ఆశావర్కర్లు స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి గాంధీ చౌక్ మీదుగా పద్మశాలి కల్యాణ భవనం వరకు పెద్ద ఎత్తున బతుకమ్మ, బోనాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పద్మశాలి కల్యాణ భవనంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు బదవేని మంజుల అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ నిర్వహించారు. అక్కడి నుంచి మధ్యాహ్నం జగిత్యాల జిల్లా కేంద్రానికి యాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా జగిత్యాల కొత్త బస్టాండ్‌లోని అంబేద్కర్ చౌరస్తా నుంచి దేవిశ్రీ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యూనియన్ జిల్లా కార్యదర్శి మమత అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల, జగిత్యాలలో జరిగిన సభల్లో తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు పి.జయలక్ష్మి మాట్లాడుతూ.. ఎన్‌హెచ్ఎం పథకంలో భాగంగా 19 ఏండ్ల నుంచి రాష్ట్రంలో ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని, కానీ ప్రభుత్వం ఆశాలకు చెల్లించేది పారితోషికం మాత్రమేనని అన్నారు. ప్రతిరోజూ ఉదయం నుంచి రాత్రి వరకు పనిలో ఉండాలని, లేకపోతే పారితోషకాలు తగ్గించి రాస్తామని ఆశాలను అధికారులు బెదిరిస్తున్నారన్నారు. ఆశా వర్కర్ల పనికి ప్రతిఫలం లేనందున వారు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు తీవ్రమైన పని భారం పెరిగి అనేకమంది చనిపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్ల పనిని గుర్తించి పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.18వేలు వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రతతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బస్సు జాతా బృంద సభ్యులు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.నీలాదేవి, కోశాధికారి గంగమణి, ఉపాధ్యక్షులు ఆర్.సాధన, రాష్ట్ర సహాయ కార్యదర్శి సునీత, పద్మ, రాష్ట్ర నాయకులు బాలమణి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కోడం రమణ, జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ సూరం పద్మ, యూనియన్ జిల్లా నాయకులు దివ్య, పద్మ, వనిత, రాధ, ప్రమిల, దేవిక, వనిత తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలి

**సిపిఐ నేతలు చెన్న విశ్వనాథం, సుతారి రాములు**




కోరుట్ల:పట్టణంలోని అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని సిపిఐ నేతలు చెన్న విశ్వనాథం, సుతారి రాములు కోరారు.. సి ప్రభాకర్ భవన్లో ఆరులైన పేదలందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలని,ఇండ్లు లేని నిరుపేదలతో ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా ఇందిరమ్మ ఇండ్ల పేరున సర్వే నిర్వహిస్తున్నందున సరియైన లబ్ధిదారులను ఎంపిక చేయుటలో నిర్లక్ష్యం చేయవద్దని,సర్వే పారదర్శకంగా ఉండాలని వివరించారు.గత ప్రభుత్వంలో హాయంలో ప్రతి వార్డులో మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సర్వే జరిపి 1,500 మంది అరులైన వారు ఉన్నారని వారి సర్వేలో తేల్చి చెప్పారు. వారందరికీ డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని కేవలం డ్రా తీసి 80 మంది వరకే ఇచ్చేసి చేతులు దులుపు కున్నారన్నారు. ఆ ప్రభుత్వ వ్యతిరేకతతో పేద ప్రజలు ఓట్లతో తగిన విధంగా గుణపాఠం చెప్పారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ ఇండ్ల పేరున సర్వే జరిపి ఇండ్లు కట్టించి ఇస్తామని స్థలము ఉంటే ఐదు లక్షలు ఆర్థిక సాయం ఇస్తామని ప్రకటించిందని, సంవత్సరం గడిచిన ఇంతవరకు సరియైన లబ్ధిదారులు గుర్తించుటలో ప్రభుత్వం విఫలం చెందారని పేర్కొన్నారు. సిపిఐ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్నటువంటి పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, తాము గుర్తించిన వారికి అర్హులైన పేదలుగా సర్వే జరిపి ఇండ్లు ఇవ్వాలని కోరారు. ప్రధానంగా పట్టణంలోని ఏసుకొని గుట్ట, అర్బన్ కాలనీ, మాదాపూర్ రోడ్డు కాలనీ, నక్కల గుట్ట కాలనీ,అల్లామియాగుట్ట, బీసీ కాలనీ లలో చాలామందికి గత ప్రభుత్వాలు పట్టాలిచ్చి వదిలేశారని, పట్టాలు తీసుకున్నవారు అక్కడ ఇండ్లని కొంతమంది నిర్మాణం చేయకుండా అమ్ముకుంటున్న రన్నారు. కాబట్టి ఆ కాలనీలలో సమగ్ర సర్వే జరిపి ఇండ్లు కోసం ఎదురుచూస్తున్న వారందరికీ ఆ స్థలములను అర్హులైన పేదలకు కట్టుకొనుటకు పట్టాలు ఇవ్వాలన్నారు.. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, మాజీ కార్యదర్శి ఎద్దండి భూమయ్య, సిపిఐ సీనియర్ నాయకులు ఎండి మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు మునుగోరి హనుమంతు, ఎస్ దేవదాస్ రామిల్ల రాంబాబు, పట్టణ కార్యదర్శి ఏ న్నం రాధా, సాంబార్ మహేష్, అందే రామయ్య, ఎండి సమీర్, తదితరులు పాల్గొన్నారు..

# నమ్మకం పెంచుతూ వ్యాపారం విస్తరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ప్లాస్టిక్ ప్లేట్లు, కవర్ల వాడకం నివారించాలి**
**ఇందిరా మహిళా శక్తి యూనిట్ లను క్షేత్ర స్థాయిలో సందర్శించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం: ప్రజలలో నమ్మకం కలిగిస్తూ వ్యాపారాలను విస్తరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఇందిరా మహిళా శక్తి పథకం యూనిట్ లబ్దిదారులకు సూచించారు. సింగరేణి మండలంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద స్వశక్తి మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ యూనిట్ లను కలెక్టర్ పరిశీలించారు.కారేపల్లిలో ఇందిర మహిళా శక్తి పథకంలో విజేత ఎస్.హెచ్.జి మహిళ సమైక్య సభ్యురాలు కె. కళమ్మకు మంజురైన యూనిట్ మణి హోమ్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించారు.వెన్నెల గ్రామ గ్రూప్ సంఘం సభ్యురాలు కళావతి ఉపేందర్ కు మంజూరై నడుపుతున్న యూనిట్ వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపు ను, సాయిరాం ఎస్.హెచ్.జి సమైక్య సభ్యురాలు టి. రూపకు మంజురై నడుపుతున్న వర్ష బ్యూటి పార్లర్ సెంటర్ ను, ఇందిర ప్రియదర్శిని గ్రూప్ సభ్యురాలు గంగరబోయిన లక్ష్మీ కాంతమ్మ సత్యంకు మంజూరైన యూనిట్ మురళీ మెస్, వెజ్ అండ్ నాన్ వెజ్ కర్రీ పాయింట్ ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మణి హోం ఫుడ్ దగ్గర ఏ పదార్దాలు అమ్ముతున్నారు, యూనిట్ ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుంది, పిల్లలు ఏం చదువుకున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్ష బ్యూటీ పార్లర్ వ్యాపారం ఎలా నడుస్తుంది, పెళ్ళి సమయంలో మేకప్ పనులు ఎలా ఉంటాయి, మేనిక్యూర్ పెడిక్యూర్ వంటి కొత్త సేవలు అందించాలని, పార్లర్ కు వచ్చే కస్టమర్లతో మంచి పేరు డెవలప్ చేసుకోవాలని అన్నారు. మెస్ నిర్వాహకురాలి కోరిక మెరకు మెస్ లో భోజనం చేశారు. కూరలు రుచిగా ఉన్నాయని, భోజనం చాలా బాగుందని కలెక్టర్ కితాబిచ్చారు. వండే పదార్థాలలో శుచి, శుభ్రతను పాటిస్తూ నాణ్యతలో లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ ప్లేట్స్, కవర్స్ వాడకుండా నిషేదించాలని వాటికి ప్రత్యామ్నాయంగా అరటి అకులు ఉపయోగించాలని సూచించారు. వంట అద్భుతంగా ఉందని ఇదే పద్ధతి కొనసాగిస్తూ నమ్మకం పెంచుకుంటూ వ్యాపారం సాగించాలని ఆకాంక్షించారు.వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపు ఏర్పాటు కోసం రుణం ఎంత తీసుకున్నారు, వ్యాపారం ఎలా జరుగుతుంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పరికరాలు మాత్రమే కొనుగోలు చేసి వ్యాపారం చేయాలని, పరికరాలు కొనుగోలు చేసే టైంలో నలుగురు దగ్గర ధరలను చెక్ చేసుకోవాలని అన్నారు. మన ఆదాయం ఎలా పెంచుకోవాలో ఆలోచిస్తూ వ్యాపారం చేయాలని, న్యాయబద్ధంగా ఉండాలని, మన పెట్టుబడి త్వరగా సంపాదించాలని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపిడివో సురేందర్, ఎంఐవో జయరాజ్, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, ఏపీఎం వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు కోసం అసెంబ్లీలో చర్చించి అమలు చేయాలి

**సిఐటియు మెండె శ్రీనివాస్, ఆర్జి1, కార్యదర్శి**



గోదావరిఖని : గోదావరిఖనిలోని ఏరియా వర్క్ షాప్ లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం నాడు గోడ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది, మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీ, సింగరేణి ఎన్నికలలో ఇప్పుడున్న పాలక ప్రభుత్వం సింగరేణి కార్మికులకు సొంతిల్లు అమలు చేస్తాం, అలవెన్సుపై ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తాం, మారుపేర్ల సమస్య పరిష్కరిస్తామని చెప్పి వాగ్దానం చేయడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ గెలిచి సంవత్సరం అయినా ఇప్పటివరకు పై సమస్యల మీద చర్చించకపోవడం దురదృష్టకరమని, ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో కోల్డ్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు కార్మికుల చిరకాల కోరిక సొంతింటి పథకం అమలు కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి అమలకు చర్యలు తీసుకోవాలని సందర్భంగా డిమాండ్ చేశారు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 30000 వేల కోట్ల పైచిలుకు బకాయిలను వెంటనే విడుదల చేసే విధంగా అసెంబ్లీలో ప్రకటన చేయాలని కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నందున కోల్ బెల్ట్ ప్రాంత ఎంపీలు పార్లమెంట్లో కూడా సింగరేణికి రావలసిన బకాయిలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని, అలవెన్స్ లపై ఇన్కమ్ టాక్స్ కార్మికులకు తిరిగి చెల్లించాలని, మారుపేర్లు పెండింగ్ విజిలెన్స్ పేరుతో పెండింగ్లో పెట్టిన డిపెండెంట్ లను పూర్తిగా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, పై సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే విధంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు పోరాడుతుందని, ఆందోళన పోరాటంలో భాగంగా, ముఖ్యమంత్రికి ఇచ్చే వినతిపత్రంపై కార్మికుల సంతకాల సేకరణ కార్యక్రమం చేయడం జరుగుతుందని కార్మికులు అందరూ దీనిలో ప్రత్యక్షంగా పాలుపంచుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా రిటైర్డ్ అయినా మరియు అవబోతున్న కార్మికులు క్వార్టర్లు ఖాళీ చేయకుండా ఎవరికోటరు వారికే వస్తుందని ఆశగా ఎదురు చూసన్నా, గ్రాట్యూటి తీసుకోకుండా ఉండడం మూలంగా నష్టపోతున్నారని, మరికొందరైతే వచ్చిన డబ్బులతో ఇల్లు కూడా కట్టుకోలేకపోతున్నారని, మరియు కార్మికులు చివరి మూడు నెలలు ఆదాయపన్నుతో సగం జీతాలు ఐటీ వలన కోల్పోతున్నందున ఈ రెండు సమస్యలను సొంతింటి కలను నెరవేర్చడం ద్వారా మంగళం పాడవచ్చునని తెలిపారు. అలాగే మారుపేర్ల సమస్యను సైతం పరిష్కరించి విజిలెన్స్ పేరుతో పెండింగ్లో ఉన్న కేసులన్నింటికి ఉద్యోగాలు వచ్చేలా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శి నంది నారాయణ, సంతోష్, బాదే రవి, బొద్దుల ఓదెలు, బొడ్డుపల్లి రవి, సంతోష్, అరణ్య, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,:

# హరిత హెూటళ్లలో మద్యానికి అనుమతి

**- నీరా కూడా అందుబాటులో ఉంచుతాం**
**- పర్యాటక ఆస్తులను ప్రయివేటుపరం చేయబోం : మండలిలో మంత్రి జూపల్లి**



హైదరాబాద్: రాష్ట్రంలో పర్యాటక సంస్థకు చెందిన హరిత హెూటళ్లలో మద్యానికి అనుమతి ఇస్తామని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. శాసనమండలిలో 'తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక విధానం'అనే అంశంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరా కూడా అందుబాటులో ఉంచుతామని అన్నారు. రాష్ట్రంలో 30 హరిత హెూటళ్లు మూతపడ్డాయని చెప్పారు. పర్యాటక ఆస్తులను ప్రయివేటుపరం చేయబోమనీ, భూములను విక్రయించబోమనీ, ఆదాయాన్ని పెంచే మార్గాలను అన్వేషిస్తామని వివరించారు. విదేశీ, స్వదేశీ పర్యాటకులను ఆకర్షిస్తామని చెప్పారు. పర్యాటకరంగం నుంచి రాష్ట్ర జీడీపీకి పది శాతం నిధులను సమకూరుస్తామని అన్నారు. వచ్చే ఐదేండ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తామనీ, మూడు లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తామని వివరించారు. దేశంలో పర్యాటక రంగంలో టాప్ ఐదు రాష్ట్రాల్లో తెలంగాణ ఉండేలా అభివృద్ధి చేస్తామన్నారు. ఐకానిక్ ప్రాజెక్టులు 66 ఏండ్లకే లీజు ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ ఆస్తుల ద్వారా ఆదాయం సమకూరుస్తామని అన్నారు. నిరర్థక ఆస్తులుగా మిగలొద్దని చెప్పారు. తెలంగాణను పర్యాటక హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. అమరజ్యోతి స్మారక చిహ్నం వద్ద అమరవీరుల పేర్లను రాయాలని ప్రభుత్వం భావిస్తున్నదని వివరించారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు.

# పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయాలి..

**- లేదంటే అర్హులతో గృహప్రవేశం చేయిస్తాం**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు**
**- జిల్లెల్లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన సిపిఐ బృందం**



తంగళ్ళపల్లి: బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పేద ప్రజలకు పంపిణీ చేయాలని,లేదంటే అర్హులైన పేదలతో గృహప్రవేశాలు చేయిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. మండలంలోని జిల్లెల్లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సిపిఐ బృందం మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూగత ఐదేళ్ల కింద 27 డబల్ బెడ్రూంలో ఇండ్లను బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించి పేదలకు పంపిణీ చేయకుండా నిర్మానుషంగానే వదిలిపెట్టిందన్నారు. నిర్మించిన ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మౌలిక సదుపాయాలు, రోడ్డు మార్గము ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతోమంది పేదలు అర్హులు ఉన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచిపోయిన పేద ప్రజలకు ప్రజలకు పంపిణీ చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. జిల్లెళ్ళ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి,అర్హులైన పేదలను గుర్తించి వెంటనే పంపిణీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# నిరసనల పేరుతో సభా సమయం వృథా

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

సిటీ: బీఆర్ఎస్ నాయకులు రోజుకో రీతిలో నిరసన పేరుతో విలువైన సభా సమయాన్ని వృథా చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. తమ ప్రభుత్వం చక్కటి పాలసీలు తెస్తుంటే, బీఆర్ఎస్ వాట్సాప్ యూనివర్సిటీ అబద్ధాలు ప్రచారం చేస్తోందన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు చలో రాజ్ భవన్ చేపట్టామని, రోడ్డుపై బైటాయించి ప్రధాని, అదానీ ఒక్కటైనట్టు నినదించినట్టు చెప్పారు. మణిపూర్‌లో మానవీయ ఘటనలు జరుగుతున్నా ప్రధాని సోయి లేకుండా వ్యవహరిస్తు న్నారని విమర్శించారు.



ప్రధాని, అదానీ అంశంలో బీజేపీ నాయకులు స్పందిం చాలి కానీ, హరీశ్‌రావుకు ఏం నొప్పి అని ప్రశ్నించారు. దీన్ని బట్టి బీజేపీ, బీఆర్ఎస్ భారు భారు అని స్పష్టం అవుతోందన్నారు. హరీశ్‌రావు వైఖరి బీజేపీకి బీ–టీమ్ అన్నట్టు కనిపిస్తున్నదని, అందువల్ల బీఆర్ఎస్‌ని బీజేపీలో విలీనం చేసుకోవాలని సూచించారు. తాము అదానీతో చట్ట వ్యతిరేక ఒప్పందాలు ఒక్కటీ చేసుకోలేదని చెప్పారు. దేశ సంపదను దోచుకుంటున్న అదానీపై జేపీసీ వేయడానికి తాము అసెంబ్లీలో తీర్మానం పెడతామని, మద్దతు ఇవ్వాలని కోరారు. పదేండ్ల కిందట 600వ స్థానంలో ఉన్న అదానీ మూడో స్థానానికి ఎలా ఎదిగారో బీజేపీ నేతలు సమాధానం చెప్పాలన్నారు.

# పిల్లలు పుట్టకుండా మావోయిస్టుల ఆపరేషన్లు

రాయ్ పూర్: మావోయిస్టులను పూర్తిగా ఏరివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారిని జనజీవన స్రవంతిలోకి ఆహ్వానిస్తున్నాయి. వారికి జీవనోపాధి కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాయి. ఆయుధాలను వదిలి అజ్ఞాతం వీడిలాని విజ్ఞప్తి చేస్తున్నాయి. అయినా అడవుల్లోనే ఉ ండి ఉద్యమం చేసేవారికి వార్నింగ్ ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా ఓ అంశం ఆసక్తికరంగా మారింది.కేంద్ర హోంమంత్రి అమిత్ షా జగదల్పూర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అస్సాం రాష్ట్రాలకు చెందిన మాజీ మావోయిస్టులతో కాసేపు మాట్లాడారు. ఈ సమయంలో.. తెలంగాణకు చెందిన ఓ మాజీ మావోయిస్టు అమిత్ షాకు ఆసక్తికరమైన విషయం చెప్పారు.'సీనియర్ మావోయిస్టు నేతల ఆదేశాల మేరకు పెళ్లికి ముందు తాను పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకోవాల్సి వచ్చింది. జనజీవన స్రవంతిలో కలిశాక తిరిగి దానికి విరుగుడు శస్త్రచికిత్స చేయించుకున్నా. ప్రస్తుతం ఓ బాబు ఉన్నాడు. పిల్లలు పుడితే ఉ ద్యమంపై అంతగా దృష్టిపెట్టరన్న ఉద్దేశంతో.. మావోయిస్టు నేతలు తమ దళ సభ్యులకు అలా ఆపరేషన్లు చేయిస్తుంటారు' అని మాజీ మావోయిస్టు అమిత్ షాకు చెప్పారు.మాజీ మావోయిస్టులతో మాట్లాడటం తనకు చాలా సంతోషంగా ఉందని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఉద్యమాన్ని వీడి లొంగిపోయేలా మాజీ సహచరులకు సందేశం పంపించాలని వారికి సూచించారు. లేనిపక్షంలో భద్రతా బలగాల చేతుల్లో వారికి చావుదెబ్బ తప్పదని హెచ్చరించారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టురహితంగా మారుతుందని.. అమిత్ షా స్పష్టం చేశారు.సామ్రాజ్యవాదులు, దేశ, విదేశీ కార్పొరేట్లు, దోపిడీ పాలకుల సొంత లాభాల కోసమే.. భారతదేశంలో మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో ఈ నరమేధం కొనసాగుతుందని.. ఆ పార్టీ దళ సభ్యులు ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉండి దేశ సంపదను, శ్రమను కారు చౌకగా అమ్మడానికి, దోపిడీ అనుకూల విధానాలు సరళం చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు.దేశ వనరులను, శ్రమను కాపాడే లక్ష్యంతో మావోయిస్టు పార్టీ నాయకత్వంలో పీడిత ప్రజల వైపు పోరాడుతున్నామని మావోయిస్టు దళ సభ్యులు చెబుతున్నారు. ఈ ప్రజా పోరాటాలు వారి సొంత లాభాలకు అడ్డుగా మారడంతో.. మావోయిస్టు పార్టీని, పీడిత ప్రజలను నిర్మూలించాలని పథకం వన్నారని ఆరోపిస్తున్నారు. దోపిడీ వర్గాలు తమ ఆర్థిక సంక్షోభాలను, తమ మార్కెట్ విస్తరణను యుద్ధం ద్వారా పరిష్కరించుకోవాలనుకుంటారని ఫైర్ అవుతున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆపరేషన్ కగార్‌ను కొనసాగిస్తున్నాయని మావోయిస్టు పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్లకు దోచిపెట్టడంలో, మావోయిస్టు పార్టీని నిర్మూలించడంలో బీజేపీ, కాంగ్రెస్‌లు వేర్వేరు కాదంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తామని.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి సాయుధ బలగాల మద్దతుతో పాటు ఆర్థిక బలం కావాలన్నారని.. ఆనాటి నుంచి కాంగ్రెస్ మావోయిస్టు పార్టీపై నిర్బంధాన్ని పెంచిందని అంటున్నారు.

# మద్యం ఆదాయం 20 వేల కోట్లు దాటేసింది

హైదరాబాద్: తెలంగాణలో మద్యం విక్రయాలతో ప్రభుత్వ ఖజానాకు 8 నెలల్లో రూ.20,903.13 కోట్ల ఆదాయం సమకూరినట్లు అబ్కారీ శాఖ వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు ఎక్సైజ్ శాఖకు మద్యం అమ్మకాలపై రెవెన్యూ రూపేణా రూ.10,285.58 కోట్లు విలువ ఆధారిత పన్ను రూపంలో రూ.10,607.55 కోట్లు వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ అసెంబ్లీలో ప్రకటించింది.తెలంగాణ శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు కేపీ వివేకానంద, హరీశ్ రావు, కౌశిక్ రెడ్డి, అనిల్ జాదవ్ లు అడిగిన ప్రశ్నలకు అబ్కారీ శాఖ సమాధానం ఇచ్చింది. బెల్టు షాపులు ఎన్ని ఉన్నాయని సభ్యులు అడిగిన ప్రశ్నకు.. రాష్ట్రంలో బెల్ట్ షాపులకు సంబంధించి ఎలాంటి ప్రస్తావన లేదని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది.అక్రమ మద్యం విక్రయాలను కట్టడి చేస్తున్నామని, ఎక్సైజ్ చట్టాల ప్రకారం ఎప్పటికప్పుడు అనధికారిక మద్యం విక్రయాలపై కేసులు నమోదు చేస్తున్నామని సభలో ప్రకటించింది. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు నాటికి అనధికారిక విక్రయాలపై 6,915 కేసులు నమోదు చేశామని వివరించారు. ఈ కేసుల్లో 6,728 మందిని అరెస్టు చేయడంతో పాటు 74,425 లీటర్ల మద్యం 353 వాహనాలను జప్తు చేసినట్లు వెల్లడించారు. మద్యపాన దుష్ప్రభావాలు, మత్తు పదార్థాల దుర్వినియోగంపై తెలంగాణలో 735 అవగాహన సదస్సులు నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మద్యం విక్రయా లతో ఏపీలో ఎక్సైజ్ శాఖకు దాదాపు 36వేల కోట్ల రుపాయల ఆదాయం సమకూరింది. అన్ని రకాల ఖర్చులు మినహాయించగా దాదాపు రూ.30వేల కోట్లకు పైగా ఆదాయం ప్రభుత్వానికి లభించింది. 2019-24 మధ్య ఏపీలో మద్యం ధరల్ని గణనీయంగా పెంచడంతో పాటు ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలను నిర్వహించడంతో ప్రభుత్వానికి భారీగా ఆదాయం లభించింది.అక్టోబర్ 16 నుంచి ఏపీలో ప్రైవేట్ మద్యం దుకాణాలు ప్రారంభం అయ్యాయి. అక్టోబర్ 16 నుంచి డిసెంబర్ 9 వరకు రూ.4,677 కోట్ల వ్యాపారం జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. 55 రోజుల వ్యవధిలో 61.63 లక్షల కేసుల లిక్కర్, 19.33 లక్షల కేసుల బీర్లు విక్రయించినట్టు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. వైసీపీ హయాంలో ప్రభుత్వమే స్వయంగా మద్యం షాపులు నిర్వహిం చింది. అయితే కూటమి సర్కార్ ఆ విధానానికి స్వస్తి పలికింది. రెండేళ్ల పాటు అమల్లో ఉండే కొత్త మద్యం పాలసీని తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం...ప్రైవేట్ లిక్కర్ షాపులకు టెండర్లు పిలిచి 3,300 లిక్కర్ షాపులు ఏర్పాటు చేసింది.రాష్ట్ర వ్యాప్తంగా 3,300 లిక్కర్ దుకాణాల టెండర్ల రూపంలో ప్రభుత్వానికి దాదాపు రూ.2,000 కోట్ల ఆదాయం సమకూరింది. అక్టోబర్ 16వ తేదీ నుంచి నూతన మద్యం షాపులు ప్రారంభం అయ్యాయి. అయితే నిబంధనల ప్రకారం షాపులు పాడుకున్న యజమానులకు 20 శాతం కమిషన్ ఇవ్వాలి. అయితే ఇంకా పాత మద్యమే విక్రయిస్తున్నట్లు చెబుతున్న ఎక్సైజ్ శాఖ...కమిషన్ తక్కువగా ఇస్తుంది. ఇప్పటికైనా 20శాతం కమిషన్ ఇవ్వాలని మద్యం షాపుల యజమానుల నుంచి ఒత్తిడి వస్తుంది.20 శాతం కమిషన్ ఇవ్వకుంటే నష్టాలు వస్తాయని మద్యం దుకాణాలు యజమా నులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, బార్లలో కలిపి అక్టోబర్ 16వ తేదీ నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు రూ.4,677 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. రానున్న రోజుల్లో లిక్కర్ సేల్స్ మరింత పెరిగే అవకాశం ఉంది. క్రిస్టమస్, సంక్రాంతి సీజన్ కావడం లిక్కర్ సేల్స్ మరింత పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

# ఆదిలాబాద్ కవ్వాల్ అభయారణ్యంలో విదేశీ పక్షుల సందడి

అదిలాబాద్: ఉమ్మడి ఆదిలాబాద్ లోని కవ్వాల్ అటవీ ప్రాంతంలో ప్రకృతి అందాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల బర్డ్, బటర్ ఫ్లై వాక్ నిర్వహించారు. కాగా అడవిలో పలు అరుదైన పక్షులు పర్యాటకులను కనువిందు చేశాయి.కవ్వాల్ టైగర్ జోన్లోని జన్నారం అటవీ డివిజన్లో పక్షులు ఆవాసాలు ఏర్పాటు చేసుకుని చూపరులను ఆకట్టుకుంటున్నాయి. పక్షి ప్రేమికులు వాటిని తిలకించేందుకు అటవీశాఖ అధికారులు బర్డ్ వాక్ పేరిట అవకాశం కల్పిస్తున్నారు. రెండేళ్లుగా ఫిబ్రవరిలో బర్డ్వాక్ నిర్వహించగా వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి అనేక మంది పక్షి ప్రేమికులు వచ్చి పక్షులను తమ కెమె రాల్లో బందించు కుంటున్నారు.జన్నారం అటవీ డివిజన్ లోని కల్పకుంట, బైసన్ కుంట, మైసమ్మకుంట, తదితర ప్రాంతాల్లోని అడవుల్లో వివిధ రకాల పక్షులు ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నాయి. విదే శాల నుంచి వచ్చిన పక్షులు కూడా ఇక్కడ కనిపి స్తాయి. ఎప్పుడూ చూడని అరుదైన పక్షులకు ఆవాసంగా జన్నారం అటవీ డివిజన్ ఉంది. అధి కారులు, సిబ్బంది పక్షుల రకాలు, వాటి శాస్త్రీయ నామాలు, వివరాలు తెలుసుకునేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. అప్పటి నుంచి కవ్వాల్ టైగర్ జోన్లోని జన్నారం అటవీ డివిజన్ ను పక్షు లకు కూడా ఆవాసంగా గుర్తించారు.రెడ్ రీసెల్డ్ ల్యాప్ విగ్, వైట్ ఐ బెజార్డ్, ఫైడ్ కింగ్ ఫిషర్, వైట్ త్రోటెడ్ కింగ్ ఫిషర్ వంటి పక్షులు కనిపించాయని అధికారులు అటవీ శాఖ అధికారులు తెలిపారు.కవ్వాల్ లో పక్షులను చూసేందుకు తమ కెమెరాల్లో బంధించేందుకు ఫోటోగ్రాఫర్లు అధిక సంఖ్యలో వస్తున్నందున అటవీ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నారు. పక్షులని తమ కెమెరా లో బందించేందుకు తదితర ప్రాంతాల నుండి మహారాష్ట్ర, కాకినాడ, హైదరాబాద్, వరం గల్, కరీంనగర్, తదితర ప్రాంతాల నుంచి పక్షి ప్రేమికులు, ఫోటోగ్రాఫర్లు వచ్చి తమ కెమెరా లో బందిస్తున్నారు. రాత్రి అక్కడే ఉండి ఉదయం పక్షులను తిలకించే వీలు కల్పిస్తు న్నారు. ఉదయం బర్డ్వాక్ చేసు కునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసి వారి అనుభవాలను తెలుసుకుంటున్నారు.

ఈ సందర్భంగా అడవుల్లో రెడ్ రీసెల్డ్ ల్యాప్ విగ్, వైట్ ఐ బెజార్డ్, ఫైడ్ కింగ్ ఫిషర్, వైట్ త్రోటెడ్ కింగ్ ఫిషర్ వంటి పక్షులు కనిపించాయని కవ్వాల్ పర్యాటకులను ఆకర్షిస్తోందని అధికారులు తెలిపారు.బర్వాకా ఫెస్టివల్ కు వచ్చే ప్రకృతి ప్రేమికులకు అటవీశాఖ అధికారులు మంచి ఆతిథ్యం ఇస్తున్నారు. నేచర్ ఎంజాయ్ చేసే విధంగా వచ్చిన వారికి జన్నారం అటవీ డివిజన్ లోని బైసన్ కుంట, ఇండన్ పల్లి రేంజ్ లోని బర్తన్పేట్ బేస్ క్యాంప్లలో డేరాలు ఏర్పాటు చేసి అందులో బస చేసే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు

# కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తారా...?

హైదరాబాద్: రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ సర్కారుకు ఏడాది నిండింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లో చాలా వరకు సంతృప్తి వ్యక్తమవుతోంది. కానీ.. కొందరు చేసే పొలిటికల్ కామెంట్స్ రచ్చ చేస్తున్నాయి. ముఖ్యంగా ఇటీవల కాంగ్రెస్ నేతలు కేసీఆర్ ఆనవాళ్ల గురించి చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.కేసీఆర్.. తెలంగాణ మలిదశ పోరాటంలో కీలకంగా వ్యవహరించిన నేత. తెలంగాణ ఏర్పాటులో కేసీఆర్ పాత్ర ఎంతో కీలకం. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన కృషి ఎన్నో మంచి ఫలితాలను ఇచ్చిందనే అభిప్రాయాలు ఉన్నాయి. అయితే.. కేసీఆర్ తీసుకున్న రాజకీయ నిర్ణయాలు, ఇతర కారణాల వల్ల ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించారు. కానీ ఇప్పటికీ కేసీఆర్ అంటే తెలంగాణ, తెలంగాణ అంటే కేసీఆర్ అనే భావన చాలామందిలో ఉంది.ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన మెజార్టీ ఇచ్చారు. ఐదేళ్లు పాలించమని, ఇచ్చిన హామీలు నేరవేర్చమని ఎన్నికల్లో గెలిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. అటు హామీల అమలు, ప్రభుత్వ పనితీరుపై చాలావరకు ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది. కొన్ని హామీలు అమలు ఆలస్యం అయినా.. ముమ్ముందు చేస్తారులే అనే భావన ప్రజల్లో ఉ ంది.ఇక్కడిదాకా బాగానే ఉన్నా.. అసలు సమస్య ఈమధ్యనే మొదలైంది. తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మారిపోయాయి. దీన్ని బీఆర్ఎస్ గట్టిగా వ్యతిరేకించింది. అంతే స్థాయిలో కాంగ్రెస్ తిప్పికొట్టింది. కానీ.. కాంగ్రెస్ నేతలు మరో అడుగు ముందుకేసి ఓ కీలకమైన కామెంట్ చేశారు. తెలంగాణలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని.. కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉండే నేతలు వ్యాఖ్యానించారు.ఈ కామెంట్స్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి కష్టాలను తీసుకొస్తున్నాయని.. రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ లీడర్లు ఇష్యూపై మాట్లాడి.. విమర్శలు చేస్తే బాగుండేదని.. అనవసరంగా కేసీఆర్ ఆనవాళ్ల అంశాన్ని నెత్తిన వేసుకున్నారని.. అదే పార్టీకి చెందిన నేతలు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాదే అయ్యింది. ఈ ఏడాదిలో మహిళలకు ఫ్రీ బస్సు మినహా.. కాంగ్రెస్ పేరు చెబితే ఇంకేం గుర్తుకురావు అనే అభిప్రాయాలు ఉన్నాయి.కానీ.. కేసీఆర్ పేరు చెబితే.. ఇప్పుడున్న సచివాలయం, అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహం, హైదరాబాద్‌లో రోడ్ల అభివృద్ధి, జిల్లాల్లో కలెక్టరేట్లు, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, వ్యవసాయానికి ఉచిత కరెంట్.. ఇలా ఎన్నో పథకాలు గుర్తోస్తాయి. అన్నింటికి మించి.. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడనే పేరుందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.కేసీఆర్ హయాంలో ఉన్న పథకాల్లో అక్రమాలు జరిగాయా లేదా అనే విషయంపై విమర్శలు చేస్తే బాగుండేది. కానీ కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని మాట్లాడటం సరికాదు. గతంలో కేసీఆర్ ఇలానే హేళనగా మాట్లాడి, ఇతర పార్టీల నాయకులను చులకనగా మాట్లాడి నష్టపోయారు. ఇప్పుడు మా కాంగ్రెస్ పార్టీ వాళ్లు అదే చేస్తున్నారు. కేటీఆర్, హరీష్ రావు లాంటి వారిని విమర్శించినా పెద్దగా నష్టం ఉండదు. కానీ.. కేసీఆర్ గురించి మాట్లాడేటప్పుడు కాస్త ఆలోచించుకొని విమర్శలు, ఆరోపణలు చేస్తే బాగుంటుంది' కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు అభిప్రాయపడ్డారు.కేసీఆర్ ఎన్నికల్లో ఓడిపోయినా.. తెలంగాణలో ఆయనకున్న గుర్తింపు, పేరు తగ్గదు. పక్క రాష్ట్రాల్లో కొందరు నాయకులు చేసిన వ్యాఖ్యల వల్ల ప్రజాగ్రహానికి గురయ్యారు. అలాంటి ఉదాహరణలు మన కళ్ల ముందే ఉన్నాయి. కాబట్టి కేసీఆర్‌పై మాట్లాడేటప్పుడు కాస్త ఓపికతో మాట్లాడాలి. నేరుగా కేసీఆర్ ఏదైనా కామెంట్ చేస్తే.. దానికి సమాధానం చెప్పడం, కౌంటర్ ఇవ్వడం వరకు బాగానే ఉంటుంది. కానీ.. ఇతర బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలకు బదులుగా.. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామనడం కరెక్ట్ కాదు అనేది నా అభిప్రాయం' ఆ సీనియర్ నేత చెప్పారు.

# కరీంనగర్ జిల్లా నుంచి కవిత పోటీ

కరీంనగర్: వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే బీఆర్ఎస్ పార్టీ రెడీ అవుతోందా? నియోజకవర్గాల ఎంపికలో పెద్దాయన నిమగ్నమయ్యారా? పార్టీని నమ్ముకున్న నేతలకు ఇప్పటికే నియోజకవర్గాలు కేటాయించే పనిలో పడ్డారా? ఈసారి లోక్‌సభకు బదులు అసెంబ్లీ నుంచి కవిత బరిలోకి దిగుతున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.ముందస్తు ఎన్నికలు సూచనతో బీఆర్ఎస్ అలర్ట్ అయ్యింది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ బిల్లు-2014 ప్రకారం.. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. ఇంతకీ సీట్లు ఈసారి ఎక్కడ పెరుగుతున్నాయి? జీహెచ్ఎంసీ పరిధిలో పెరుగుతున్నాయా? లేక మిగతా నియోజకవర్గాల్లో పెరుగుతున్నాయా? ఇదే చర్చ బీఆర్ఎస్ నేతల్లో మొదలైంది. అసెంబ్లీ లాబీల్లో మాట్లాడిన మంత్రులు ఈసారి తెలంగాణలో 34 అసెంబ్లీ సీట్లు పెరుగుతున్నాయని మీడియా చిట్‌చాట్‌లో చెప్పుకొచ్చారు. ఏయే ప్రాంతాల్లో సీట్లు పెరుగుతున్నాయనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సీట్లు పెరుగుతున్నట్లు ఓ అంచనా.ఎందుకంటే తెలంగాణలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలు హైదరాబాద్ నగరానికి తరలివస్తున్నారు. దీంతో సిటీ జనాభా పెరుగుతోంది. దీనికితోడు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చినవారు ఇక్కడే ఉండడంతో జీహెచ్ఎంసీ పరిధిలో సీట్లు పెరుగుతున్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సీట్లు ఎంపిక కేసీఆర్ మొదలుపెట్టినట్టు తెలుస్తోంది. మరి కవిత ఎక్కడి నుంచి పోటీ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. లోక్‌సభ బరిలో దిగుతున్నారా? లేక అసెంబ్లీ నుంచి తొలిసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారా? అన్న చర్చ బీఆర్ఎస్‌లో మొదలైపోయింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి బరిలోకి దిగాలని ప్లాన్ చేస్తున్నారట కవిత. అందుకు సంబంధించి తెర వెనుక చకచకా పనులు చేస్తూ వెళ్లిపోతున్నారు. జగిత్యాల నుంచి గతంలో గెలిచిన సంజయ్.. కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో అక్కడి నుంచే అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావిస్తున్నారు.జగిత్యాల నియోజకవర్గం నుంచి రెండుసార్లు గెలుపొందారు డాక్టర్ సంజయ్. ఆయనను రాజకీయాల్లోకి తీసుకురావడం, గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారట కవిత. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ జోరు కొనసాగినా, జగిత్యాలలో మాత్రం కారు పట్టు నిలుపుకోవడం వెనుక కవిత ఉందని ఆ పార్టీ లోకల్ కేడర్ బలంగా నమ్ముతోంది.సంజయ్ వెళ్లిన తర్వాత అక్కడ ఆ నియోజకవర్గానికి ఇన్‌ఛార్జ్ ఎవరినీ నిలబెట్టలేదు బీఆర్ఎస్. దీంతో కవిత ఆ నియోజకవర్గంపై ఫోకస్ చేసినట్టు కేడర్ మాట. ఆ నియోజకవర్గంలో వరుసగా కార్యక్రమాలు చేపట్టడం ఇదే కారణమని అంటున్నారు.రాజకీయాల్లో కవిత యాక్టివ్ అయిన తర్వాత ర్యాలీ, మీటింగ్ అక్కడే తొలుత పెట్టారు. నాటి తెలంగాణ తల్లి విగ్రహానికి అక్కడే శంకుస్థాపన చేశారామె. మండలిలో ఆ నియోజకవర్గం నుంచే ప్రధానంగా మాట్లాడుతున్నారట. మొత్తానికి అన్నీ పనులు అక్కడి నుంచే మొదలుపెడుతున్నారట కవిత.

# సిరిసిల్ల కార్మికులకు పొంగల్ సందడి

కరీంనగర్: వస్త్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సిరిసిల్ల నేతన్నలకు ఉ పాధి దొరికింది. సాంచల్ బంద్ అయి ఉపాధి కరువై ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న నేతన్నకు తమిళనాడు బాసటగా నిలిచింది. పొంగల్ చీరల ఆర్డర్ ఇచ్చి నేతన్నకు చేతినిండా పని కల్పించింది. వస్త్ర పరిశ్రమ నిలయమైన సిరిసిల్ల సాంచల చప్పుడుతో సందడిగా మారింది.ఏడాది కాలం ఉపాది లేమితో సిరిసిల్ల నేత కార్మికులు కొట్టుమిట్టాడుతున్నారు. వారికి కాస్త ఊరటనిచ్చేలా తమిళనాడు ప్రభుత్వం భారీ ఆర్డర్ ఇచ్చింది. వచ్చే నెల జనవరి లో జరిగే పొంగల్ పండుగను తమిళ ప్రజలు వైభవంగా జరుపుకుంటారు. అక్కడి ప్రభుత్వం మహిళలకు పొంగల్ కానుకగా చీరలను అందజేయనుంది. అందుకు కావాల్సిన చీరల ఆర్డర్ ను తమిళ ప్రభుత్వం సిరిసిల్ల నేతన్నలకు ఇచ్చింది. దీంతో నేతన్నలకు చేతినిండా పని దొరికింది. తమిళనాడు చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నల ఇంటా ముందస్తు సంక్రాంతి శోభ సంతరించుకుంది.తమిళనాడు ప్రభుత్వం ప్రతి సంవత్సరం సంక్రాంతి (పొంగల్) పండుగకు పేదలకు చీరలను పంపిణీ చేస్తుంది. ఈసారి 3.12 కోట్ల చీరలు, పంచెల ఉత్పత్తికి రూ.485.25 కోట్లు కేటాయించింది. అందులో1.56 కోట్ల చీరలు ఉన్నాయి. ఇవి తమిళనాడు లోని తిరుపూర్, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్ ప్రాంతాల్లోని మరమగ్గాలకు ఆర్డర్లు ఇవ్వగా.. సమయం తక్కువగా ఉండడంతో పండుగకు సకాలంలో చీరలు కావాలని టెండర్ల ద్వారా సిరిసిల్ల కు ఆర్డర్లు ఇచ్చారు.11 లక్షల మీటర్ల చీరల బట్ట ఉ త్పత్తి అర్డర్లు (సుమారు 2 లక్షల చీరలు) రావడంతో నేత కార్మికులకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు చీరలు ఉత్పత్తి చేయడం ద్వారా నెల రోజులపాటు కార్మికులకు ఉపాధి లభిస్తుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు తరహాలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నేతన్నలను ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా కోటి 30 లక్షల చీరెలు ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలని పాలిస్టర్ బట్ట తయారు చేస్తే కనీస గిట్టు బాటు కావడం లేదని ప్రభుత్వమే కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నారు.తమిళనాడు ప్రభుత్వానికి అవసరమైన చీరల ఉత్పత్తితో సిరిసిల్లతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో చీరల సందడి నెలకొంది. సిరిసిల్లతోపాటు చంద్రంపేట, తంగళ్ళపల్లి, రాజీవ్ నగర్, గంగాధర మండలం గర్షకుర్తి ప్రాంతాల్లో తమిళనాడు చీరల ఉత్పత్తి చేస్తూ నేతన్నలు ఉపాధి పొందుతున్నారు. ఒక్క మీటరు బట్ట నేసి ఇస్తే రూ.6 ఇస్తున్నారు. అదే లేబర్ కు ప్రతీ మీటరుకు రూ.2.50 చెలిస్తారు. సాంచాలపై ఉత్పత్తి చేసిన బట్ట ఆధారంగా ఆసామికి, కార్మికుడికి కూలి లభిస్తుంది.సిరిసిల్లలో గతంలో తెల్లని పాలిస్టర్ బట్టను మాత్రమే ఉత్పత్తి చేసే నేత కార్మికులు పవర్ లూమ్స్ పై టెక్నాలజీ జోడించి వివిధ డిజైన్ లో బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగారు. మగ్గాలకు జకార్డ్, దాబీలను అమర్చుకొని కొంగు, చీరల బార్డర్, అంచుల్లో రకరకాల పలు రంగులను కలిపి అందమైన చీరలు నేశారు. దీంతో ఇప్పుడు సిరిసిల్ల వస్త్రానికి నవ్యత, నాణ్యత అదనపు ఆకర్షణగా నిలుస్తున్నాయి. త్వరలో మహిళా సంఘాల కు చీరలు పంపిణీ చేస్తామని తెలిపిన తెలంగాణ ప్రభుత్వం సిరిసిల్లలోనే ఆ చీరలను నేయించే సన్నాహాలు జరుగుతున్నాయి.

# సంక్రాంతి నుంచి మరో రెండు హామీలు

నిజామాబాద్: సంక్రాంతి వస్తోంది. సంబరాలు తెస్తోంది. ఎటు చూసినా గ్రామాలు సందడి సందడిగా కనిపిస్తాయి. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ ఆనందమయ క్షణాల్లో ఉంటారు. అటువంటి సంక్రాంతి సంబరాలకు తెలంగాణ సర్కార్ సరికొత్త పథకాలతో సందడి చేయనుంది. సంక్రాంతి అంటేనే సందడి.. సంబరం.. అందుకే సీఎం రేవంత్ రెడ్డి, పేదల కుటుంబాల్లో కూడా ఆ సంబరాన్ని తెచ్చేందుకు పెద్ద ప్లాన్ వేశారు.తెలంగాణ సర్కార్ ఏడాది పాలనలో ఏం చేసిందంటే.. చాలానే చేసిందంటున్నారు ప్రజలు. అందుకు ఉదాహరణే మొన్న జరిగిన ప్రజా విజయోత్సవాలు. ఏడాది కాలంలో మహిళలకు ఫ్రీ బస్, సుమారు 55 వేల ఉద్యోగాలు, రుణమాఫీ, గృహ జ్యోతి, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, గురుకులం విద్యార్థులకు మెనూ మార్పు, మూసీ ప్రక్షాళన, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, సింగరేణి కార్మికులకు బోనస్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలకు శ్రీకారం చుట్టారు.సంక్రాంతికి తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా వినూత్న పథకాలను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. అందులో ప్రధానంగా భూమి లేని పేదలకు ఆర్థిక చేయూత అందించేందుకు సీఎం రేవంత్ సర్కార్, దేశంలో ఎక్కడా లేని విధంగా సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. భూమి ఉంటే సాగుతో ఆదాయం అందుతుంది. అదే లేని వారి పరిస్థితి ఎట్లా అంటూ ఆలోచించిన ప్రభుత్వం, వారికి ఏడాదికి రూ. 12 వేలు అందించేందుకు సిద్ధమవుతోంది. డిసెంబర్ 28న ఈ పథకానికి తొలి అడుగు పడనుంది.అలాగే ఏ పథకం వర్తించాలన్నా రేషన్ కార్డు అవసరం. అర్హత ఉండి రేషన్ కార్డు లేని ఎన్నో కుటుంబాలు ఉన్నాయి. ప్రభుత్వాలు మారినా ఇటువంటి వారికి మాత్రం రేషన్ కార్డు లేదన్నది వాస్తవం. అందుకే సంక్రాంతి పండుగ తర్వాత సుమారు 30 లక్షలకు పైగానే రేషన్ కార్డులను ప్రభుత్వం అందించనుంది. దీనితో ఎన్నో పేద కుటుంబాలకు మేలు జరగనుంది. ఇటీవల నిర్వహించిన కుటుంబ సర్వే ద్వారా, రేషన్ కార్డు లేకుండా ఇబ్బందులకు గురవుతున్న వారి పరిస్థితి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.అంతేకాదు సంక్రాంతి అంటేనే పాడిపంటల పండుగని కూడా చెబుతారు. అటువంటి పండుగకు రైతన్నలలో చిరునవ్వులు చిందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టనున్నారు. ఏడాదిలో రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం, రైతు బంధు కూడా విడుదల చేయడం రైతన్నలకు అసలు సంక్రాంతి అంటే ఇదే అనే తరహాలో పథకం వరంగా మారనుంది.ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాటలు కాదు పాలన చేతల్లో చూపిస్తామంటూ ప్రకటించారు. గత పాలకులు దోచుకున్నారు.. దాచుకున్నారు. కానీ ఇందిరమ్మ రాజ్యంలో వాటికి చోటు లేదు. ప్రజా సంక్షేమమే మా ధ్యేయమంటూ సీఎం చెప్పారు.

# సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకాలు

## కలెక్టర్ బి.సత్యప్రసాద్.

జగిత్యాల : సీనియర్ సిటీజేన్స్ సమాజ మార్గదర్శకులని కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.కలెక్టర్ ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 డైరీలను,వృద్ధుల సంరక్షణ చట్టం పిలుపు మాస పత్రికలను కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ అయిన తల్లిదండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్లలో ఆర్డీవోలు వయోధికుల కేసుల సత్వర పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్ గా నిలిచారని తమ అసోసియేషన్ తరపున కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు,ఎం.డి.జబ్బార్,ఎండి.ఇక్బాల్,దిండిగాల విఠల్,తదితరులు పాల్గొన్నారు.

# ఐసీసీ కీలక ప్రకటన.. భారత్‌కు బిగ్ షాక్!

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణకు సంబంధించి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) కీలక ప్రకటన చేసింది. అప్‌కమింగ్(2024-2027) ఐసీసీ టోర్నీల్లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికగానే జరుగుతాయని పేర్కొంది.

పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరి నుంచి ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీతోనే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది.

భారత్ వేదికగా జరిగే మహిళల వన్డే ప్రపంచకప్ 2025, పురుషుల టీ20 ప్రపంచకప్ 2026లో పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికగా జరుగుతాయని పేర్కొంది. హైబ్రిడ్ మోడల్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) అంగీకరించినందుకు ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ 2028 ఆతిథ్య హక్కులను రివార్డ్‌గా ఇచ్చినట్లు తెలిపింది.

2029-2031 మధ్య జరిగే ఐసీసీ మహిళల టోర్నీని ఆస్ట్రేలియా నిర్వహిస్తదని పేర్కొంది . పాకిస్థాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 షెడ్యూల్‌ను అతి త్వరలో వెల్లడిస్తామని తెలిపింది. 2017లో చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగ్గా.. ఫైనల్లో భారత్‌ను ఓడించి పాకిస్థాన్ విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్‌తో పాటు మొత్తం 8 జట్లు బరిలోకి దిగనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి సంబంధించిన తటస్థ వేదిక ఏంటో ఐసీసీ వెల్లడించలేదు.

దుబాయ్ వేదికగానే భారత్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. వాస్తవానికి ఈ షెడ్యూల్‌ను ఇప్పటికే ప్రకటించాల్సి ఉంది. కానీ భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య నెలకొన్న విభేదాల కారణంగా ఐసీసీ వాయిదా




వేసింది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించలేమని, తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని బీసీసీఐ.. ఐసీసీని కోరింది. తమ ఆటగాళ్ల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేసింది. మరోవైపు హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహించేందుకు మొదట్లో పీసీబీ అంగీకరించలేదు. తమకు తీవ్ర నష్టం జరుగుతోందని వాదించింది. కానీ ఐసీసీ గట్టిగా వాదించడంతో తమకు నష్ట పరిహారంతో పాటు భారత్ వేదికగా జరిగే టోర్నీల్లో తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని డిమాండ్ చేసింది. ఈ డిమాండ్‌కు భారత్ అంగీకరించలేదు. కానీ సుదీర్ఘ చర్చలు, సమావేశాల అనంతరం ఐసీసీ తుది నిర్ణయం తీసుకుంది.

# ఆ ఇద్దరిపై వేటు.. ఆసీస్‌తో నాలుగో టెస్ట్ ఆడే భారత తుది జట్టు ఇదే!

ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. డిసెంబర్ 26 నుంచి మెల్‌బోర్న్ వేదికగా జరిగే బాక్సింగ్ డే టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచి 1-1తో సమంగా నిలిచాయి. గబ్బా వేదికగా బుధవారం ముగిసిన మూడో టెస్ట్‌లో టెయిలెండర్ల అసాధారణ ప్రదర్శనతో ఓటమిని తప్పించుకున్న టీమిండియా.. రెట్టించిన ఆత్మవిశ్వాసంతో ఉంది. ఇదే జోరులో బాక్సింగ్ డే టెస్ట్‌లో ఆసీస్‌ను ఓడించాలని భావిస్తోంది.

**సిరాజ్‌పై వేటు..**

ఇప్పటికే ఈ మ్యాచ్‌కు సంబంధించిన ప్రణాళికలపై ఫోకస్ పెట్టింది. ఈ మ్యాచ్ కోసం తుది జట్టులో టీమిండియా మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా బౌలింగ్‌లో తడబడుతున్న స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌పై వేటు వేయనుంది. అతని స్థానంలో యువ పేసర్ హర్షిత్ రాణాను తుది జట్టులోకి తీసుకోవచ్చు.

జస్‌ప్రీత్ బుమ్రాకు అండగా సిరాజ్ మరో ఎండ్‌లో రాణించలేకపోతున్నాడు. గబ్బా టెస్ట్‌లో సిరాజ్ తొడ కండరాల గాయంతో కూడా ఇబ్బంది పడ్డాడు. ఈ గాయం నేపథ్యంలో అతనికి నాలుగో టెస్ట్ నుంచి విశ్రాంతినిచ్చే ఛాన్స్ ఉంది.

**జడేజా, గిల్ డౌట్..**

గబ్బా టెస్ట్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన రవీంద్ర జడేజాను జట్టులో కొనసాగించే ఛాన్స్ ఉంది. బ్యాటింగ్‌లో జడేజా సత్తా చాటినా.. బౌలింగ్‌లో మాత్రం తేలిపోయాడు. బౌలింగ్ కోసం ఆలోచిస్తే జడేజా స్థానంలో వాషింగ్టన్ సుందర్ రీఎంట్రీ ఇచ్చే ఛాన్స్ ఉంది. బ్యాటింగ్ ఆర్డర్‌లో శుభ్‌మన్ గిల్‌ను పక్కనపెట్టవచ్చు.

అతని స్థానంలో ధ్రువ్ జురెల్ లేదా సర్ఫరాజ్ ఖాన్‌కు అవకాశం



ఇవ్వవచ్చు. చివరి అవకాశంగా శుభ్‌మన్ గిల్‌ను కొనసాగించే అవకాశాలు కూడా ఉన్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, యశస్వి జైస్వాల్ స్థాయికి తగ్గట్లు రాణించాల్సి ఉంది. టాప్ -6 బ్యాటర్లలో ముగ్గురు చెలరేగినా టీమిండియాకు తిరుగుండదు.

**ఆ బంతుల జోలీ పోకుండా..**

తొలి మూడు టెస్ట్‌ల్లో చేసిన తప్పిదాల నుంచి భారత బ్యాటర్లు పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ముఖ్యంగా ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీలను వదిలేయడంపై భారత బ్యాటర్లు ఫోకస్ పెట్టాలి. కనీసం బంతి పాతబడేవరకైనా క్రీజులో ఓపికగా ఆడాలి. మరీ ముఖ్యంగా ఓపెనర్లు శుభారంభం అందించడం టీమిండియాకు చాలా కీలకం.

**బాక్సింగ్ డే టెస్ట్ కోసం భారత తుది జట్టు(అంచనా)**

యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్/సర్ఫరాజ్ ఖాన్, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా/వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, ఆకాశ్ దీప్, హర్షిత్ రాణా/మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా

# మహిళా జర్నలిస్ట్ తో కోహ్లీ వాగ్వాదం!

ఆస్ట్రేలియా మీడియాపై టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన కటుంబ సభ్యులను వీడియో తీయవద్దని ఎంత చెప్పినా.. వినకుండా ఆసీస్ మీడియా అత్యుత్సాహం ప్రదర్శించడంతో కోహ్లీ కన్నెర్ర చేశాడు.

ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్ట్‌ను టీమిండియా డ్రా చేసుకున్న విషయం తెలిసిందే. టెయిలెండర్ల అసాధారణ ప్రదర్శనతో ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమి నుంచి గట్టెక్కింది. దాంతో ఈ సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి.

నాలుగో టెస్ట్ మెల్‌బోర్న్ వేదికగా డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోసం టీమిండియా గురువారం గబ్బా నుంచి మెల్ బోర్న్‌కు చేరుకుంది. మెల్ బోర్న్ విమానాశ్రయానికి సతీమణి అనుష్కశర్మతో పాటు వామికా, అకాయ్‌లతో విరాట్ కోహ్లీ రాగా.. ఆసీస్ మీడియా వారిని టార్గెట్ చేసింది.

తమ పిల్లల ఫొటోలు, వీడియో తీయవద్దని కోహ్లీ ఎంత చెప్పినా.. వినని ఆసీస్ మీడియా అత్యుత్సాహం ప్రదర్శించింది. దాంతో తీవ్ర అసహనానికి గురైన కోహ్లీ.. ఆసీస్ మీడియా ప్రతినిధులతో వాగ్వాదానికి దిగాడు. ఓ మహిళా జర్నలిస్ట్‌ను గట్టిగా మందలించాడు. తీసిన వీడియోను డిలీట్ చేయాలని సూచించాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



తమ పిల్లలను మీడియాకు దూరంగా స్వేచ్ఛగా పెంచాలనుకున్న విరుష్క దంపతులు.. ఇప్పటికే మీడియా చానెళ్లన్నిటికీ ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. తమ పిల్లలను ఫొటోలు, వీడియో తీయవద్దని, తమ ప్రైవసీని గౌరవించాలని కోరారు. పాపరాజీలను కూడా స్పెషల్‌గా రిక్వెస్ట్ చేశారు. సెలెబ్రిటీల పిల్లలమనే విషయం తెలియకుండా స్వతంత్రంగా పెంచాలనుకున్న విరుష్క.. తమ నివాసాన్ని లండన్‌కు మార్చుకున్నారు. ఖాళీ సమయం దొరికితే అక్కడికే వెళ్లి గడుపుతున్నారు. ఈ ఏడాదే అనుష్క శర్మ అకాయ్‌కు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. కూతురు వామికా 2021లో పుట్టింది.

# టీ20ల్లో భారీ రికార్డుపై కన్నేసిన స్మృతి మంధాన

భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉంది. ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో శతకం బాదిన ఆమె..

ప్రస్తుతం వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడు టీ20 సిరీస్‌లోనూ అదరగొడుతోంది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో అర్ధ శతకాలు చేసిన మంధాన.. ఇప్పుడు భారీ రికార్డుపై కన్నేసింది. ఆమె మరో 34 పరుగులు చేస్తే అంతర్జాతీయ టీ20ల్లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా రికార్డు సృష్టిస్తుంది. గురువారం భారత్, విండీస్ మధ్య మూడో టీ20లో మంధాన ఈ ఫీట్ సాధించే అవకాశముంది. ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన వారి జాబితాలో శ్రీలంక కెప్టెన్ చమరి ఆటపట్టు (720 పరుగులు) అగ్రస్థానంలో ఉంది. మంధాన ఈ ఏడాది ఇప్పటివరకు 22 టీ20లు ఆడింది. ఏడు అర్ధ సెంచరీలు, 40.35 సగటుతో 686 రన్స్ చేసింది. ఇక, విండీస్‌తో మూడు టీ20ల విషయానికొస్తే.. మొదటి రెండు



మ్యాచ్‌ల్లో ఇరు జట్లు చెరో విజయం సాధించాయి. ఇవాళ జరగనున్న మూడో టీ20లో గెలిచిన జట్టు సిరీస్‌ను కైవసం చేసుకుంటుంది.

# అశ్విన్ కూడా ఎంఎస్ ధోనీ లాగా రిటైర్మెంట్ ప్రకటించాడు..

సడెన్ గా అంతర్జాతీయ క్రికెట్ వీడ్కోలు పలికి స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అందిరిని ఆశ్చర్యపరిచాడు. చాలా మంది అశ్విన్ మరికొంత కాలం టీమిండియాకు ఆడాల్సి ఉందని అంటున్నారు.

అనిల్ కుంబ్లే తర్వాత అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా అశ్విన్ నిలిచాడు. అశ్విన్ రిటైర్మెంట్ పై భారత జట్టు మాజీ కోచ్ రవి శాస్త్రి స్పందించారు. రవిచంద్రన్ అశ్విన్ ఊహించని రిటైర్మెంట్‌ను ఎంఎస్ ధోని ఆశ్చర్యకరమైన రిటైర్మెంట్‌తో పోల్చాడు. భారత మాజీ కెప్టెన్, ధోని కూడా 2014లో ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మధ్యలోనే రిటైర్మెంట్ ప్రకటించాడు.

రవి శాస్త్రి సేన్ రేడియోలో మాట్లాడారు. 2014లో ఎంఎస్ ధోని ఆకస్మిక టెస్ట్ రిటైర్మెంట్‌ను గుర్తుచేసుకున్నాడు. మెల్ బోర్న్ క్రికెట్ గ్రౌడ్ లో మ్యాచ్ డ్రా అయిన తర్వాత ధోని వీడ్కోలు పలికాడని పేర్కొన్నాడు. "ఎంఎస్ ధోని లాగా అతను వేచి ఉండడు. %వీజ+%లో మ్యాచ్ డ్రా అయిన తర్వాత రవీ, నేను జట్టు సభ్యులతో 5 నిమిషాలు మాట్లాడాలని అన్నాడు. నేను ఓకే చెప్పాను. కేవలం 5 నిమిషాల ప్రసంగంలో తన రిటైర్మెంట్ ను ప్రకటించాడు" రవి శాస్త్రి గుర్తు చేసుకున్నాడు.

"మీకు తెలుసా.. నేను సిడ్నీలో ఉండను. కానీ మీకు నా పూర్తి మద్దతు ఉంటుంది. నేను ఆడడానికి ఐపీఎల్ క్రికెట్ ఉంది" అని శాస్త్రి పేర్కొన్నారు.

ధోయనీకి సన్నిహితంగా ఉండే ఆటగాళ్లలో ఎవరికీ కూడా అతని నిర్ణయం గురించి ఆలోచన లేదని శాస్త్రి చెప్పాడు. అతను 100వ



మ్యాచ్ లేదా గొప్ప వీడ్కోలు కోసం వేచి ఉండకుండా వైదొలగాలని నిర్ణించుకున్నాడు. " జట్టు సభ్యులు అందురు షాక్ లో ఉన్నారు. నేను డ్రెస్సింగ్ రూమ్ చుట్టూ చూశాను. అందరులో ఆశ్చర్యంలో ఉన్నారు" అని రవి శాస్త్రి గుర్తు చేశాడు.

రవిచంద్రన్ అశ్విన్ 105 టెస్టుల్లో 536 వికెట్లు పడగొట్టగా.. 3,474 పరుగులు చేశాడు. మొదటి టెస్ట్ మ్యాచ్ 2011, నవంబర్ 6న వెస్టిండిస్ తో ఆడాడు.

తన మొదటి వన్డే మ్యాచ్ శ్రీలంకతో 2010 జూన్ 5 ఆడగా.. 116 వన్డే మ్యాచ్ లో 156 వికెట్లు తీయడంతో పాటు 707 పరుగులు చేశాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ ఉండగా.. టెస్ట్ ల్లో 6 సెంచరీలు, 14 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# చెన్నై చేరుకున్న అశ్విన్.. ఇంటి దగ్గర ఘన స్వాగతం..

**- రిటైర్మెంట్ తర్వాత తొలిసారి చెన్నైకి అశ్విన్**

**- చెన్నై విమానాశ్రయంలో అతనికి అభిమానుల ఘన స్వాగతం**

**- అక్కడి నుంచి ఇంటికి వచ్చిన అశ్విన్ కు కుటుంబ సభ్యుల గ్రాండ్ వెల్‌కమ్**

**- అశ్విన్ రాకతో కాలనీ మొత్తం సందడిగా మారిన వైనం**

అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన రవిచంద్రన్ అశ్విన్ ఆస్ట్రేలియా నుంచి గురువారం ఉదయం స్వదేశానికి చేరుకున్నాడు. చెన్నై విమానాశ్రయంలో దిగిన అతనికి అక్కడ అభిమానులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఇంటికి వచ్చిన అశ్విన్ కు కుటుంబ సభ్యులు గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు. వీడ్కోలు ప్రకటన తర్వాత ఆస్ట్రేలియా నుంచి బుధవారం బయల్దేరిన అశ్విన్ గురువారం ఉదయానికి చెన్నైలోని తన ఇంటికి చేరుకున్నాడు. బ్యాండ్ మేళం చప్పుళ్లు, కోలాహాలంతో కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు, అభిమానులు దిగ్గజ క్రికెటర్‌కు పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అశ్విన్ రాకతో కాలనీ మొత్తం సందడిగా మారింది. ఇక ఇంటి గేటు వద్దకు చేరుకోగానే కుటుంబ సభ్యులు కూడా




భావోద్వేగానికి గురయ్యారు. ఇంటి వద్ద అశ్విన్ మీడియాతో మాట్లాడాడు. "నేను చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడనున్నాను. వీలైనంత ఎక్కువ కాలం చెన్నై తరఫున ఆడాలని అనుకుంటున్నాను. ఓ క్రికెటర్‌గా అశ్విన్ అలసిపోలేదు. కానీ, భారత క్రికెటర్‌గా ఆ నిర్ణయం తీసుకునే సమయం వచ్చింది అంతే" అని అన్నాడు. ఇక రిటైర్మెంట్ ప్రకటించడం కష్టంగా అనిపించిందా? అన్న ప్రశ్నకు అశ్విన్ బదులిస్తూ... "వీడ్కోలు నిర్ణయం అనేది ప్రతి ఒక్కరికీ ఓ భావోద్వేగ సందర్భం. కానీ, నాకు ఇది సంతృప్తినిచ్చింది. ఎప్పట్నుంచో నాలో కూడా ఈ ఆలోచన ఉంది. గబ్బా టెస్టు సమయంలో నాలుగో రోజు... ఇక నిర్ణయం తీసుకోవాలి అనిపించింది, ఐదో రోజు ప్రకటించా"అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

# దానికేం బాధగా లేదు.. వీలైనంత ఎక్కువ కాలం సీఎస్కేకు ఆడతా: అశ్విన్

బుధవారమే ఆస్ట్రేలియా నుంచి బయలుదేరిన అశ్విన్ ఇవాళ భారత్‌కు చేరుకున్నాడు. చెన్నైలోని తన నివాసంలో అశ్విన్‌కు ఘన స్వాగతం లభించింది. అశ్విన్ కారులోంచి దిగగానే తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు హత్తుకొని భావోద్వేగానికి గురయ్యారు. బ్యాండ్ భాజాలతో గ్రాండ్ వెల్‌కమ్ చెప్పిన అభిమానులు అతడిపై పూలవర్షం కురిపించారు. కొందరు ఆటోగ్రాఫ్‌లు తీసుకున్నారు. అనంతరం అశ్విన్‌మీడియాతో మాట్లాడాడు. టీమ్‌ఇండియా కు కెప్టెన్‌గా వ్యవహరించనందుకు చింతిస్తున్నారా అని అడగ్గా.. 'నేను ఇప్పుడు బాధపడ్డాను. అంతా అయిపోయింది. కెప్టెన్సీ చేయనందుకు బాధపడిన వ్యక్తులను చూశాను. నాకు మాత్రం ఎలాంటి విచారం లేదు. నాకు సంబంధించినంతవరకు ఈ రిటైర్మెంట్ అనేది పెద్ద నిర్ణయం కాదు. ఎందుకంటే నేను కొత్త మార్గాన్ని స్వీకరించబోతున్నాను. ఇంతమంది ఇక్కడికి వస్తారని ఊహించలేదు. ఎలాంటి హడావుడి లేకుండా ఇంట్లోకి వెళ్లాలనుకున్నా. కానీ, మీరు నాకు ఘన స్వాగతం పలికారు. 2011లో ప్రపంచ కప్ సాధించిన తర్వాత ఇలానే గ్రాండ్ వెల్‌కమ్ లభించింది. నేను ఇప్పుడు విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నాను. కాబట్టి కొత్త లక్ష్యాలు ఏవీ పెట్టుకోలేదు. ఐపీఎల్ కోసం ఎదురుచూస్తున్నా. నేను సీఎస్కే తరఫున ఆడబోతున్నా. వీలైనంత ఎక్కువకాలం చెన్నై తరఫున ఆడాలనుకుంటున్నా. క్రికెటర్‌గా నా కెరీర్ ముగియలేదు. భారత ఆటగాడిగా అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించా అంతే' అని అశ్విన్ పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా అశ్విన్ వీడ్కోలు ప్రకటనపై అతడి తండ్రి రవిచంద్రన్ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అతడు అనేక అవమానాలు ఎదుర్కొన్నాడని, అనూహ్య రిటైర్మెంట్ వెనుక అది కూడా ఓ కారణమై ఉండొచ్చని వ్యాఖ్యానించారు. "వాస్తవానికి అశ్విన్ నిర్ణయం నాక్కూడా చివరి నిమిషంలోనే తెలిసింది. ఈ అనూహ్య ప్రకటనతో మేమంతా షాక్ అయ్యాం. కానీ, ఆటకు వీడ్కోలు పలకడం అనేది అతడి ఇష్టమే.. ఇందులోనే నేను ఎలాంటి జోక్యం చేసుకోలేను. అయితే, ఉన్నట్టుండి ఇప్పుడే ప్రకటన చేయడం వెనుక చాలా కారణాలు ఉండొచ్చు. అవేంటో అశ్విన్‌కి మాత్రమే తెలుసు. బహుశా అవమానాలు కూడా ఓ కారణం కావచ్చు..! అతడైనా వాటిని ఎన్నాళ్లపాటు సహిస్తాడు?" అని ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విన్ తండ్రి తెలిపారు.

# విజయ్ హజారే ట్రోఫీ కోసం ఎంపిక చేసిన ముంబై జట్టులో పృథ్వీ షాకు చోటు దక్కని విషయం తెలిసిందే.

ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబైకి ప్రాతినిధ్యం వహించిన పృథ్వీ షా ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి తారా జువ్వలా దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా జట్టుకు దూరమయ్యాడు. చెడు స్నేహాలతో.. గాయాలు, చెడు స్నేహం, క్రమశిక్షణరాహిత్యం అతని కెరీర్‌ను దెబ్బతీసాయి. చివరకు ఐపీఎల్‌లో కూడా అన్‌సోల్డ్‌గా నిలిచాడు. రంజీ ట్రోఫీ మధ్యలోనే క్రమశిక్షణా రాహిత్యంతో ముంబై జట్టులో చోటు కోల్పోయాడు. ఇది అతనిపై తీవ్ర ప్రభావం చూపించింది. 6 ఏళ్ల పాటు అంటిపెట్టుకున్న ఢిల్లీ క్యాపిటల్స్ ఐపీఎల్ 2025 మెగా వేలంలో వదిలేయగా.. ఒక్క ఫ్రాంచైజీ కూడా పృథ్వీ షాను తీసుకునేందుకు ఆసక్తి చూపలేదు. రూ. 75 లక్షల కనీస ధరకు కొనుగోలు చేయలేదు. ఫిట్‌నెస్, క్రమశిక్షణారాహిత్యంతో పక్కకుపెట్టేసాయి. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో మళ్లీ ముంబై జట్టులోకి రీఎంట్రీ ఇచ్చిన పృథ్వీ షా మళ్లీ పూర్వవైభవం అందుకుంటాడని అంతా అనుకున్నారు. కానీ విజయ్ హజారే ట్రోఫీకి ఎంపిక చేసిన జట్టులోనే పృథ్వీ షా చోటు దక్కించుకోలేకపోయాడు.

**నేనింకేం చేయాలి..?**

తనను ఎంపిక చేయకపోవడంపై పృథ్వీ షా తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. తాను ఇంకేం చేయాలని ఆవేదన వ్యక్తం చేశాడు.

దేవుడా చెప్పు.. నేను ఇంకేం చేయాలి. 65 ఇన్నింగ్స్‌లు.. 3399 పరుగులు.. 55.7 సగటు.. స్ట్రైక్‌రేట్ 126 నమోదు చేసినా.. నా ఎంపికకు ఇవి సరిపోలేదు. అయినా నీ(దేవుడి)పై నా నమ్మకం సడలదు. ప్రజలు కూడా నన్ను విశ్వసిస్తారని ఆశిస్తున్నా. ఎందుకంటే నేను ఖచ్చితంగా పునరాగమనం చేస్తాను. ఓం సాయిరామ్' అని ఇన్‌స్టా స్టోరీలో పృథ్వీ షా పేర్కొన్నాడు.

**నిన్ను చూస్తేనే ఆటకు పనికిరావని తెలుస్తోంది..**

ఈ పోస్ట్ నేపథ్యంలో ముంబై క్రికెట్ అసోసియేషన్ అధికారి అతని వేటుకు గల కారణాన్ని వెల్లడించాడు. 'పృథ్వీ షాను విజయ్ హజారే ట్రోఫీకి ఎంపిక చేయకపోవడానికి ప్రధాన కారణం అతని ఫిట్‌నెస్. అంతేకాకుండా అతని ప్రదర్శన కూడా గొప్పగా లేదు. ప్రధాన కారణం మాత్రం ఫిట్‌నెస్. ఇటీవల అతను ఆడిన మ్యాచ్‌లను చూస్తేనే ఈ విషయం అర్థమవుతోంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**